# హైదరాబాద్–చెన్నై బుల్లెట్ ట్రైన్
# 2 గంటల్లో రయ్.. రయ్

తమిళనాడు సర్కారు విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని అలైన్ మెంట్ మార్పులు




**హైదరాబాద్ -మహా:** హైదరాబాద్ - చెన్నై మధ్య ప్రయాణం ఇక హాయిహాయిగా జరగనుంది. బుల్లెట్ ట్రైన్ తో దూరాన్ని భారీగా తగ్గించేందుకు రైల్వేశాఖ డిసైడ్ అయింది. హైదరాబాద్–చెన్నై బుల్లెట్ ట్రైన్‌కు సంబంధించి రైల్వే అధికారులు తుది అలైన్‌మెంట్‌ను డీపీఆర్‌లో చేర్చేందుకు సమర్పించారు. తమిళనాడుకు ఉన్న ప్రత్యేక అభ్యర్థన మేరకు గూడూరు బదులుగా తిరుపతి స్టేషన్‌ను కొత్త మార్గంలో చేర్చారు. తమిళనాడు ప్రభుత్వం ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపిన వెంటనే, డీపీఆర్ ను ఒక నెలలో పూర్తిచేస్తారు.

## 12 గంటల ప్రయాణం.. కేవలం 2 గంటలు 20 నిమిషాలు

ఈ బుల్లెట్ రైలు కారిడార్ ప్రారంభమైతే, ప్రస్తుతం 12 గంటలు పడుతున్న హైదరాబాద్–చెన్నై ప్రయాణం కేవలం 2 గంటల 20 నిమిషాలకు కుదించబడనుంది.

### తమిళనాడులో రెండు స్టేషన్లు

- చెన్నై సెంట్రల్
- మింజూరు సమీపంలో కొత్త స్టేషన్

### ప్రతి స్టేషన్ చుట్టూ 50 ఎకరాల్లో టీఓడీ అభివృద్ధి

ప్రతి స్టేషన్‌కు ఆనుకుని సుమారు 50 ఎకరాల్లో 'ట్రాన్సిట్ ఒరియెంటెడ్ డెవలప్‌మెంట్ (టీఓడీ)' చర్యలు చేపట్టాలని యోచిస్తున్నారు. దీనితో వాణిజ్య, రవాణా, సేవా రంగాల్లో భారీ అవకాశాలు ఏర్పడనున్నాయి. ఈ ప్రాజెక్ట్‌తో హైదరాబాద్–చెన్నై మధ్య కనెక్టివిటీ, ప్రయాణ వేగం, ఆర్థిక కార్యకలాపాలు కొత్త స్థాయికి చేరనున్నాయి.

### ఇదీ రూట్

హైదరాబాద్ → నల్లగొండ → గుంటూరు → ఒంగోలు → నెల్లూరు → తిరుపతి → చెన్నై





26-11-2025

# మహా పత్రిక

బుధవారం, హైదరాబాద్ | సంపుటి- 22 సంచిక- 338 పేజీలు-08 వెల-రూ.6

Follow: @mahaadaily

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM


ANN తెలుగు

## మోగిన పంచాయతీ నగారా

### మూడు విడతల్లో ఎన్నికలు

డిసెంబర్ 11, 14, 17 తేదీల్లోనే ఎన్నికలు

ముందే చెప్పిన మహా

12,728 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు

రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి ఎన్నికల కోడ్

ఉదయం నుండి మధ్యాహ్నం దాకా పోలింగ్.. మధ్యాహ్నం 2గంటల నుండి కౌంటింగ్



**హైదరాబాద్ -మహా:**

తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. మంగళవారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఈ మేరకు వివరాలను వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,728 సర్పంచ్ స్థానాలకు, 1,12,242 వార్డు స్థానాలకు మొత్తం 3 విడతల్లో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు ఎస్ఈసీ చెప్పారు. మొదటి విడత డిసెంబర్ 11, రెండో విడత డిసెంబర్ 14, మూడో విడత డిసెంబర్ 17 ఉంటుందన్నారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు.. ఓట్ల లెక్కింపు అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి జరుగుతుంది. ఈ ప్రకటనతో రాష్ట్రవ్యాప్తంగా తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది.

**పల్లెల్లో పండుగ వాతావరణం**

తెలంగాణ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ ఎన్నికలకు ఎట్టకేలకు ముహూర్తం ఖరారైంది. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) షెడ్యూల్‌ను విడుదల చేయడంతో..రాష్ట్రంలోని 31 జిల్లాల పరిధిలో కోటి 66 లక్షల మంది గ్రామీణ ఓటర్లు తమ నాయకులను ఎన్నుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఈ ప్రకటనతో రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో ఎన్నికల సందడి మొదలైంది. ఎస్ఈసీ అధికారిణి రాణి కుముదిని ప్రకటించిన వివరాల ప్రకారం.. ఈ ఎన్నికల ప్రక్రియ మొత్తం మూడు విడతల్లో జరగనుంది. షెడ్యూల్ విడుదలైన నాటి నుంచే రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ వెంటనే అమల్లోకి వచ్చింది. నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం మొదటి విడతకు నవంబర్ 27న, రెండో విడతకు నవంబర్ 30న, మూడో విడతకు డిసెంబర్ 3న ప్రారంభమవుతుంది.

### స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల

మూడు విడతల్లో ఎన్నికలు

| ఎన్నికలు | పోలింగ్ | నామినేషన్లు ప్రారంభం |
|---|---|---|
| తొలి విడత | డిసెంబర్ 11 | నవంబర్ 27 |
| రెండో విడత | డిసెంబర్ 14 | నవంబర్ 30 |
| మూడో విడత | డిసెంబర్ 17 | డిసెంబర్ 3 |

**టాప్ న్యూస్**

## అసెంబ్లీలో నేనే సీనియర్

- ఏడుసార్లు ఒకే బీఫామ్ పై గెలిచా
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

02



## ఐబొమ్మ రవి రాబిన్ హుడ్

- నా అభిప్రాయం అదే
- సజ్జనార్ ప్రెస్ మీట్ తప్పు
- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

02



## ఆ డీసీసీ అధ్యక్షుడిని అరెస్ట్ చేయండి

- ఎస్పీకి మంత్రి కోమటిరెడ్డి లేఖ
- తక్షణమే డీసీసీ పదవి నుండి తొలగించాలని సీఎంకు లేఖ

02






02

# జీహెచ్ఎంసీ విస్తరణకు మంత్రివర్గం ఆమోదం

- విలీనం కానున్న 27 మునిసిపాలిటీలు, కార్పోరేషన్లు
- ఓఆర్ఆర్ లోపల అంతా జీహెచ్ఎంసీనే.. ఆనుకుని ఉన్నవి కూడా
- రామగుండంలో 800మెగావాట్ల ప్లాంట్.. మక్తల్, పాల్వంచలో కూడా పరిశీలన
- హైదరాబాద్ లో అండర్ గ్రౌండ్ కేబుల్ సిస్టం
- ప్రతిష్ఠాత్మకంగా గ్లోబల్ సమ్మిట్
- సీఎం రేవంత్ అధ్యక్షతన కేబినెట్ సమావేశం.. కీలక నిర్ణయాలు

**హైదరాబాద్, మహా:** జీహెచ్ఎంసీ విస్తరణకు తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఓఆర్ఆర్ లోపల, ఆనుకుని ఉన్న 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం సుమారు 4 గంటలకుపైగా వివిధ అంశాలపై చర్చించింది. రాష్ట్ర మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయాలను మంత్రి శ్రీధర్‌బాబు మీడియాకు వెల్లడించారు. పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, తుక్కుగూడ, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట, బోడుప్పల్, నిజాంపేట్, ఫిర్జాదిగూడ, జవహర్‌నగర్ మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అంతేకాకుండా మరో డిస్కమ్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి తెలిపారు. కొత్త డిస్కమ్ పరిధిలోకి లిఫ్ట్ ఇరిగేషన్ కనెక్షన్లు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై, వ్యవసాయ కనెక్షన్లు, మిషన్ భగీరథ కనెక్షన్లు వస్తాయన్నారు. వచ్చే పదేళ్లలో విద్యుత్ డిమాండ్‌కు అవసరమైన ఏర్పాట్లపై చర్చినట్లు వివరించారు. ఈ క్రమంలోనే 3వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలు చేయాలని, ఈ మేరకు త్వరలోనే టెండర్లు పిలవాలని నిర్ణయించినట్లు చెప్పారు.



## 500 ఏళ్ల సమస్య పరిష్కారం

### భారతీయ సాంస్కృతిక చైతన్యానికి అయోధ్య సాక్షి

అయోధ్యలో ధ్వజారోహణ కార్యక్రమంలో ప్రధాని మోదీ

**అయోధ్య, మహా:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం అయోధ్యలో ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బాలరాముడి ఆలయ శిఖరంపై జెండాను ఎగురవేసిన అనంతరం ప్రధాని ప్రసంగించారు. భారతీయ సాంస్కృతిక చైతన్యానికి అయోధ్య సాక్షిగా నిలిచిందన్నారు.

మిగతా 2లో

## గ్లోబల్ తెలంగాణ లక్ష్యం

**ఆరు రోజుల విజన్ 2047 ప్లానింగ్ ఖరారు**

సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా సమీక్షలు

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కోసం యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు

**హైదరాబాద్, మహా:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025' కోసం ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. వచ్చే ఏడాది డిసెంబర్ 8, 9 తేదీల్లో జరగనున్న ఈ అంతర్జాతీయ సదస్సును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ సదస్సుకు దేశీయంగానే కాకుండా, వివిధ దేశాల నుంచి పారిశ్రామికవేత్తలు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు, ప్రముఖ ఆర్థిక నిపుణులు, దార్శనికులు పెద్ద ఎత్తున హాజరవుతున్న నేపథ్యంలో,

మిగతా 2లో








### డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ సమావేశాలు

ఈనెల 30న అఖిలపక్ష భేటీ

వివరాలు 4లో

### మంత్రివర్గ నిర్ణయాలు.. వెల్లడించిన మంత్రులు

- పంచాయతీల్లో 90శాతం గెలవాలి
- గ్లోబల్ సమ్మిట్ ప్రతిష్ఠాత్మకం

02

### అనుకున్నది సాధించిన మంత్రి వాకిటి శ్రీహరి

ఎమ్మెల్యేగా డిమాండ్.. మంత్రిగా సాధన.. పంతం నెగ్గింది

02

ANN తెలుగు

# మహా పత్రిక

02

బుధవారం, హైదరాబాద్ | 26-11-2025 | జనరల్ న్యూస్ | GENERAL NEWS | WWW.MAHAADAILY.COM

# జీహెచ్ఎంసీ విస్తరణకు మంత్రివర్గం ఆమోదం

(మొదటిపేజీ తరువాయి)

రామగుండం థర్మల్ పవర్ స్టేషన్లో కొత్తగా నిర్మించే 800 మెగావాట్ల ప్లాంట్ ను ఎన్టీపీసీ అధ్వర్యంలో చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. పాల్వంచ, మక్తల్ లోనూ ఎన్టీపీసీ అధ్వర్యంలో విద్యుత్తు ప్లాంట్ల నిర్మాణానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించింది. ఎన్టీపీసీ కి ఈ యూనిట్ నిర్మాణం అప్పగిస్తే విద్యుత్ యూనిట్ రేట్ ఎంత పడుతుంది.. జెన్ కోద్వారా చేపడితే ఎంత రేట్ పడుతుందో.. ముందుగా అంచనాలు వేసుకొని తుది పరిశీలన చేయాలని కేబినెట్ నిర్ణయించింది.

**హైదరాబాద్ లో రూ.14వేల కోట్లతో అండర్ గ్రౌండ్ కేబుల్ సిస్టం**

హైదరాబాద్ లో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే బెంగుళూరు లో అండర్ గ్రౌండ్ విద్యుత్తు కేబుల్ సిస్టమ్ ఉంది. ఇటీవలే అక్కడ అమలు చేసిన విధానాన్ని అధికారులు అధ్యయనం చేసి వచ్చారు. అక్కడ అమలు చేసిన విధానం ప్రకారం జీహెచ్ఎంసి పరిధిలో అండర్ గ్రౌండ్ కేబుల్ సిస్టమ్ ఏర్పాటుకు దాదాపు రూ. 14 వేల 725 కోట్ల ఖర్చు అవుతుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. హైదరాబాద్ సిటీని విద్యుత్ సర్కిళ్ల వారీగా మూడు విభాగాలుగా విభజించుకొని.. ఈ ప్రాజెక్ట్ చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. విద్యుత్ తో పాటు టీ ఫైబర్, వివిధ కేబుల్ నెట్వర్క్ వైర్లన్నీ అండర్ గ్రౌండ్లోనే ఉండేలా చేయాలని, ఆ కంపెనీలతో సంప్రదింపులు జరపాలని నిర్ణయం తీసుకుంది. అందుకు సంబంధించి వర్కింగ్ ప్లాన్ రెడీ చేయాలని అధికారులను ఆదేశించింది.

**జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కొత్తగా ఏటీసీ**

జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో కొత్తగా అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇప్పుడున్న 56 ఏటీసీ లతో పాటు కొత్తగా 6 ఐటీఐలలో ఏటీసీ లను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు.

**కేబినెట్ కీలక నిర్ణయాలు ఇవే**

1. హైదరాబాద్ తెలంగాణ కోర్ అర్బన్ ఏరియా పరిధిలో ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లన్నీ జీ



హెచ్ఎంసీలో విలీనం చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఔటర్ రింగ్ రోడ్ లోపల బయట, ఓఆర్ఆర్ ను ఆనుకొని ఉన్న 27 అర్బన్ లోకల్ బాడీస్ (మున్సిపాలిటీ, కార్పొరేషన్లను) జీహెచ్ఎంసీ లో విలీనం చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అందుకు అవసరమైన జీహెచ్ఎంసీ యాక్ట్, తెలంగాణ మున్సిపల్ యాక్ట్ లకు సవరణలు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

2. రాష్ట్రంలో ఇప్పుడున్న ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ రెండు డిస్కమ్లతో పాటు కొత్తగా మూడో డిస్కమ్ ఏర్పాటు చేసేందుకు ఈ రోజు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ కనెక్షన్లు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్, మిషన్ భగీరథ, సురక్షిత మంచి నీటి పథకాలు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లయ్ సీవరేజ్ బోర్డ్ పవర్ కనెక్షన్లన్నీ కొత్త డిస్కమ్ పరిధిలోకి వస్తాయి.

3. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్, రాబోయే పదేండ్లకు అవసరమయ్యే విద్యుత్తు సరఫరా, విద్యుత్తు ఉత్పత్తి అంచనాలను కేబినేట్ సమగ్రంగా చర్చించింది. విద్యుత్తు విభాగం అధికారులు సమగ్రంగా సమర్పించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ను పరిశీలించింది. పునరుత్పాదక విద్యుత్తు వినియోగం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నిబంధనల ప్రకారం.. రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ వినియోగాన్ని పెంచేందుకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా 3000 మెగా వాట్ల సోలార్ పవర్ కొనుగోలుకు వీలైనంత తొందరగా టెండర్లు పిలవాలని నిర్ణయం తీసుకుంది.

4. సోలార్ పవర్ తరహాలోనే పంప్డ్ స్టోరేజ్ పవర్ వినియోగం పెంచాల్సి ఉంది. 2000 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ పవర్ కొనుగోలుకు టెండర్లు పిలవాలని నిర్ణయం తీసుకుంది. అయిదేళ్ళ కాల పరిమితితోనే ఈ టెండర్లు కూడా పిలవాలని కేబినెట్ నిర్ణయించింది. రాష్ట్రంలో పలు చోట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలున్నాయి. పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్లను నెలకొల్పేందుకు ముందుకు వచ్చే కంపెనీలు, పెట్టుబడిదారులకు అనుమతి ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే డిస్కమ్లు వద్ద ఉన్న ఎంవోయూలను కూడా పరిశీలించాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 10 వేల మెగా వాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ ప్లాంట్ల ఏర్పాటుకు ఆసక్తి ప్రదర్శించే కంపెనీలకు ప్రభుత్వమే అవసరమైన భూమిని కేటాయించి, నీళ్లను అందిస్తుంది. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి చేసే విద్యుత్ ను ముందుగా మన డిస్కమ్ లకే అమ్మాలనే షరతుతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుంది.

5. రాష్ట్రానికి వచ్చే కొత్త పరిశ్రమలు, పెట్టుబడులను ఆకర్షించేందుకు క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ లో భాగంగా రాష్ట్ర మంత్రివర్గం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. కొత్తగా స్థాపించే పరిశ్రమలు తమకు అవసరమైన విద్యుత్తును తమతంట తామే సొంతంగా ఉత్పత్తి చేసుకునేందుకు అవకాశం కల్పించింది. కొత్త పరిశ్రమలు క్యాప్టివ్ పవర్ జనరేషన్ కు అప్లై చేసుకుంటే వెంటనే అనుమతి ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఇందులో విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యానికి సంబంధిత ఎలాంటి గరిష్ఠ పరిమితి లేదు. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలకు ఇప్పుడున్న విధానంలోనే విద్యుత్ సరఫరా జరుగుతుంది.

6. రామగుండం థర్మల్ పవర్ స్టేషన్లో కొత్తగా నిర్మించే 800 మెగావాట్ల ప్లాంట్ ను ఎన్టీపీసీ అధ్వర్యంలో చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. పాల్వంచ, మక్తల్ లోనూ ఎన్టీపీసీ అధ్వర్యంలో విద్యుత్తు ప్లాంట్ల నిర్మాణానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించింది. ఎన్టీపీసీ కి ఈ యూనిట్ నిర్మాణం అప్పగిస్తే విద్యుత్ యూనిట్ రేట్ ఎంత పడుతుంది.. జెన్ కో ద్వారా చేపడితే ఎంత రేట్ పడుతుందో.. ముందుగా అంచనాలు వేసుకొని తుది పరిశీలన చేయాలని కేబినెట్ నిర్ణయించింది.

7. హైదరాబాద్ లో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే బెంగుళూరు లో అండర్ గ్రౌండ్ విద్యుత్తు కేబుల్ సిస్టమ్ ఉంది. ఇటీవలే అక్కడ అమలు చేసిన విధానాన్ని అధికారులు అధ్యయనం చేసి వచ్చారు. అక్కడ అమలు చేసిన విధానం ప్రకారం జీహెచ్ఎంసి పరిధిలో అండర్ గ్రౌండ్ కేబుల్ సిస్టమ్ ఏర్పాటుకు దాదాపు రూ. 14 వేల 725 కోట్ల ఖర్చు అవుతుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు.

8. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం పెద్ద నల్లబెల్లి గ్రామంలో ఎస్సీ, ఎస్టీ బీసీ యంగ్ ఇండియా ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి 20.28 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

9. ములుగు జిల్లా ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో స్పోర్ట్ స్కూల్ ఏర్పాటు చేసేందుకు 40 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

10. జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో కొత్తగా అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇప్పుడున్న 56 ఏటీసీ లతో పాటు కొత్తగా 6 ఐటీఐలలో ఏటీసీ లను ఏర్పాటు చేయాలని నిర్ణయం.

# 500 ఏళ్ల సమస్య పరిష్కారం

## భారతీయ సాంస్కృతిక చైతన్యానికి అయోధ్య సాక్షి

## అయోధ్యలో ధ్వజారోహణ కార్యక్రమంలో ప్రధాని మోదీ



(మొదటిపేజీ తరువాయి)

జైశ్రీరామ్ నినాదంతో ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ''రామభక్తుల సంకల్పం సిద్ధించింది. కోట్లాది మంది కల సాకారమైంది. శతాబ్దాల నాటి గాయాలు, బాధల నుంచి నేడు ఉపశమనం లభించింది. 500 ఏళ్లుగా ఉన్న సమస్య పరిష్కారమైంది. ఈ ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నమస్కరిస్తున్నా. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగింది. ధర్మధ్వజం కేవలం జెండా కాదు.. భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం ప్రతీక. శ్రీరాముడి సిద్ధాంతాలను ఈ జెండా ప్రపంచానికి చాటుతుంది. స్ఫూర్తి, ప్రేరణను ఇస్తుంది. కర్మ, కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మధ్వజం చెబుతుంది'' అని మోదీ పేర్కొన్నారు. 'పేదలు, దుఃఖితులు లేని సమాజాన్ని మనం ఆకాంక్షిస్తున్నాం. ధర్మధ్వజాన్ని దూరం నుంచి చూసినా రాముడిని చూసినంత పుణ్యం వస్తుంది. ఒక వ్యక్తి పురుషోత్తముడిగా ఎలా ఎదిగాడో అయోధ్య చెబుతుంది. రాముడు కులం చూడడు.. కేవలం భక్తి మాత్రమే చూస్తాడు. ధర్మధ్వజంపై కోవిదార్ వృక్షం మన ఇతిహాసాల వైభవానికి ప్రతీకగా నిలుస్తుంది'' అని ప్రధాని తెలిపారు. 'మన చుట్టూ కొందరు ఇంకా బానిస భావజాలంతో ఉన్నారు. రాముడు ఓ కాల్పనిక వ్యక్తి అని వారు అంటున్నారు. అలాంటి బానిస భావజాలం ఉన్న వ్యక్తులకు చోటు ఇవ్వొద్దు. భారత్‌లో ప్రతి ఇంట్లో, ప్రతి మనసులో రాముడు ఉన్నాడు. ప్రజాస్వామ్యానికి భారత్ పుట్టినిల్లు. ఇది మన డీఎన్ఏలోనే ఉంది. శతాబ్దాల క్రితమే భారత్‌లో ప్రజాస్వామ్య విధానం ఉంది. తమిళనాడులోని ఉత్తర మేరూర్ శాసనం ప్రజాస్వామ్యం గురించి చెబుతోంది. వచ్చే వెయ్యేళ్లు భారత్ తన శక్తిని ప్రపంచానికి చాటాలి. మానవ వికాసానికి అయోధ్య కొత్త నమూనా ఇస్తుంది'' అని మోదీ పేర్కొన్నారు.

# ఐబొమ్మ రవి రాబిన్ హుడ్

- నా అభిప్రాయం అదే.. సజ్జనార్ ప్రెస్ మీట్ తప్పు
- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, మహా:** ఐబొమ్మ రవిని ప్రజలు రాబిన్ హుడ్ అంటున్నారని, తాను కూడా అదే అంటున్నానని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. వేయి కోట్ల రూపాయలు పెట్టుబడితో సినిమాలు నిర్మించి మూడు వేల కోట్లు సంపాదించాలని కొందరు ఆశిస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. సినిమా నిర్మాతలల్లో 99 శాతం మంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారేనని, అలాంటి వారు తెలంగాణలో ఉండి అధిక సంపాదన కోసం ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణ వాసులు ఇలాంటి పనులు చేయరని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజలను దోచుకునే వారంతా ఆంధ్రప్రదేశ్ నిర్మాతలేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలు తన వద్దకు వచ్చి చెబుతున్న విషయాలనే తాను చెబుతున్నానని అనిరుధ్ రెడ్డి అన్నారు. సినిమా అనేది ఒక వ్యాపారమని ఆయన పేర్కొన్నారు. టిక్కెట్ ధరలు పెంచితే సినీ కార్మికులకు కూడా 20 శాతం వాటా ఇవ్వాలని ముఖ్యమంత్రి చెప్పిన విషయాన్ని తాను సమర్థిస్తున్నానని ఆయన అన్నారు. ఒక కమిషనర్ తన పక్కన సినిమా వాళ్లను పెట్టుకుని మీడియా సమావేశం నిర్వహించడం ప్రతికూల ప్రచారానికి దారి తీసిందని ఆయన అభిప్రాయపడ్డారు. సినిమాలు నష్టాలు మిగిల్చి రోడ్డున పడ్డ నిర్మాతలు కూడా ఉన్నారని ఆయన గుర్తు చేశారు. అధికారులు ఏ పని చేసినా, దానిని ప్రభుత్వానికే ఆపాదిస్తారని గుర్తుంచుకోవాలని ఆయన హితవు పలికారు. అధికారులు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు. ఐబొమ్మ రవి వ్యవహారాన్ని న్యాయస్థానాలు చూసుకుంటాయని అనిరుధ్ రెడ్డి తెలిపారు.

## మంత్రివర్గ నిర్ణయాలు.. వెల్లడించిన మంత్రులు

### పంచాయతీల్లో 90శాతం గెలవాలి

### గ్లోబల్ సమ్మిట్ ప్రతిష్ఠాత్మకం

**హైదరాబాద్, మహా:** మంత్రివర్గ సమావేశం నాలుగుగంటల పాటు జరగ్గా, ఈ సమావేశంలో గ్రామ పంచాయతీలను 90శాతం గెలవాలని నిర్ణయించారు. గ్లోబల్ సమ్మిట్ ను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని, విజయవంతం చేయాలని సీఎం మంత్రులను కోరారు. జూబ్లీహిల్స్ విజయంపై మంత్రులు హర్షం వ్యక్తం చేశారు. మంత్రివర్గ సమావేశ వివరాలను డిప్యూటీసీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి క్రిష్ణారావు, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యేలు విజయ రమణారావు, రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.

# గ్లోబల్ తెలంగాణ లక్ష్యం

- ఆరు రోజుల 'విజన్ 2047' ప్లానింగ్ ఖరారు
- సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా సమీక్షలు
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కోసం యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం ఈ సమ్మిట్‌ను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది.

**'తెలంగాణ రైజింగ్ 2047' డాక్యుమెంట్ ఆవిష్కరణ..**

'భారత్ ఫ్యూచర్ సిటీ'లో నిర్వహించబోయే ఈ గ్లోబల్ సమ్మిట్ వేదికగా రాష్ట్ర భవిష్యత్తుకు అత్యంత కీలకమైన 'తెలంగాణ రైజింగ్ 2047' డాక్యుమెంట్‌ని విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ప్రపంచంలోనే అగ్రగామి రాష్ట్రాలలో ఒకటిగా ఎదిగేందుకు, లక్ష్యాలను నిర్దేశించే ఈ దార్శనిక పత్రంపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. సమ్మిట్ నిర్వహణ, దార్శనిక పత్రంపై తుది మెరుగులు దిద్దడం లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం నుంచి నవంబర్ 30వరకు వరుస సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ కీలక సమావేశాలు ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో జరుగుతాయి. ఈ వరుస సమీక్షల్లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో పాటు అంశాల వారీగా సంబంధిత మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొంటారు.

**ముఖ్యమంత్రి నిర్వహించనున్న ఈ సమీక్షల షెడ్యూల్..**

**నవంబర్ 25:**

**అంశం:** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ.

**చర్చ:** సమ్మిట్‌కు సంబంధించిన ప్రధాన అజెండా, ఆహ్వానితులు, అంతర్జాతీయ భాగస్వామ్యాలు.

**నవంబర్ 26:**

**అంశం:** లాజిస్టిక్స్, సమ్మిట్ ఏర్పాట్లు.

**చర్చ:** వేదిక నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, రవాణా, ప్రతినిధులకు వసతి వంటి కార్యాచరణ ప్రణాళిక.

**నవంబర్ 27:**

**అంశం:** మౌలిక వసతులు, అభివృద్ధి.

**రంగాల సమీక్ష:** పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ, రవాణా, రోడ్లు భవనాలు, ఆర్థిక, విద్యుత్, గ్రామీణాభివృద్ధి, గృహనిర్మాణం, మున్సిపల్ వ్యవహారాలు.

**నవంబర్ 28:**

**అంశం:** విద్య, యువజన సంక్షేమం.

**రంగాల సమీక్ష:** క్రీడలు, నైపుణ్యత (స్కిల్ డెవలప్‌మెంట్), పర్యాటకం (టూరిజం), దేవాదాయ శాఖ.

**నవంబర్ 29:**

**అంశం:** వ్యవసాయం, అనుబంధ విభాగాలు, సంక్షేమం.

**రంగాల సమీక్ష:** వ్యవసాయ రంగం, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల పనితీరు.

**నవంబర్ 30:**

**అంశం:** ఆరోగ్యం, వైద్య, కుటుంబ సంక్షేమం.

చర్చ: ప్రజారోగ్య వ్యవస్థ బలోపేతం, వైద్య సేవలు, కుటుంబ సంక్షేమ కార్యక్రమాలపై ప్రణాళిక

## డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ సమావేశాలు

**ఈ నెల 30న అఖిలపక్ష భేటీ**

**హైదరాబాద్, మహా:** డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. సభా కార్యకలాపాలు సజావుగా సాగేలా చూసేందుకు అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చింది. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు నవంబర్ 30వ తేదీన ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ భేటీలో ప్రభుత్వం చర్చకు తీసుకురావాలనుకుంటున్న బిల్లులు, ఇతర ముఖ్యమైన అంశాలపై విపక్షాలకు వివరించి, వారి సహకారం కోరనుంది. డిసెంబర్ 1 నుంచి 19వ తేదీ వరకు జరగనున్న ఈ శీతాకాల సమావేశాల్లో మొత్తం 15 సిట్టింగ్‌లు ఉంటాయి

## కాంగ్రెస్‌కు ఓటేసి నన్నెందుకు అడుగుతావ్?

**నెటిజన్‌కు కేటీఆర్ సమాధానం**



**హైదరాబాద్, మహా:** తెలంగాణలో పెరిగిన ఆర్టీసీ బస్సు ఛార్జీలపై ఓ నెటిజన్ చేసిన పోస్టుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆసక్తికరంగా స్పందించారు. "అభివృద్ధి కోసం కాంగ్రెస్‌కు ఓటు వేశాను, కానీ మీరు ఈ సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించాలి" అని కోరిన నెటిజన్‌కు.. "మీరు ఓటు వేసింది కాంగ్రెస్ పార్టీకి అయినప్పుడు, ఈ ప్రశ్నకు సమాధానం కూడా వాళ్లనే అడగాలి కదా?" అంటూ కేటీఆర్ బదులిచ్చారు. పటాన్‌చెరు నుంచి డీఎల్ఎఫ్ వరకు నడిచే మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సు ఛార్జీని రూ. 30 నుంచి రూ. 45కు పెంచారని, ఇది తమ లాంటి రోజువారీ ప్రయాణికులకు భారంగా మారిందని ఓ నెటిజన్ ఎక్స్ వేదికగా ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించి, ప్రభుత్వ తీరును నిలదీయాలని కేటీఆర్‌ను ట్యాగ్ చేస్తూ కోరాడు.



## అసెంబ్లీలో నేనే సీనియర్

**ఏడుసార్లు ఒకే బీఫామ్ పై గెలిచా**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హైదరాబాద్, మహా:** ప్రస్తుత శాసనసభలో తానే సీనియర్ అని తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కేసీఆర్ తనకంటే సీనియర్ అయినప్పటికీ సభకు రావడం లేదని ఆయన అన్నారు. ప్రస్తుతం అసెంబ్లీకి వచ్చే వారిలో మాత్రం తాను సీనియర్ నాయకుడినని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయమై ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఏడుసార్లు ఒకే పార్టీ బీఫామ్‌పై గెలిచిన వ్యక్తిని తానే అని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల నాటికి మహిళా రిజర్వేషన్లు అమలులోకి వచ్చే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికి రెండు అసెంబ్లీ స్థానాలు పెరుగుతాయని ఆయన అన్నారు.

## ఆ డీసీసీ అధ్యక్షుడిని అరెస్ట్ చేయండి

- **ఎస్పీకి మంత్రి కోమటిరెడ్డి లేఖ**
- **తక్షణమే డీసీసీ పదవి నుండి తొలగించాలని సీఎంకు లేఖ**

**మహా:** నల్లగొండ జిల్లాలో డీసీసీ చిచ్చు రగిలింది. నల్లగొండ డీసీసీ అధ్యక్షుడిగా నియమించిన పున్నకైలేష్ తనపై, తన కుటుంబంపై దారుణంగా అనుచిత వ్యాఖ్యలుచేశారని, ఇతడిని వెంటనే అరెస్ట్ చేయాలని నల్లగొండ ఎస్పీకి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లేఖ ద్వారా కోరారు. ఇతడిని వెంటనే అరెస్ట్ చేయకపోతే శాంతిభద్రతల సమస్య తలెత్తే అవకాశాలున్నాయన్నారు. మరోవైపు ఇతడిని వెంటనే డీసీసీ అధ్యక్షపదవి నుండి తొలగించి, తగిన అర్హతలు కలిగిన వారిని నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా లేఖ రాశారు. ఇతడి కొనసాగింపును ఎట్టిపరిస్థితుల్లోనూ తాను సహించనని లేఖలో పేర్కొన్నారు.

## అనుకున్నది సాధించిన మంత్రి వాకిటి శ్రీహరి

**ఎమ్మెల్యేగా డిమాండ్.. మంత్రిగా సాధన.. పంతం నెగ్గింది**

**హైదరాబాద్, మహా :** తెలంగాణ ప్రభుత్వం కొడంగల్ ఎత్తిపోతల పథకం పేరును మార్చుతూ తాజాగా జీవో విడుదల చేసింది. ఈ ప్రాజెక్టును ఇకపై మక్తల్ - నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకంగా పిలవనున్నారు. ఈ పథకం నీటిని మక్తల్ మండలంలోని భూత్‌పూర్ రిజర్వాయర్ బ్యాక్ వాటర్ నుంచి తీసుకుంటున్నందున.. పేరులో మక్తల్‌ను చేర్చాలని మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పట్టుబట్టారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పటి నుంచే ఆయన చేసిన ఈ డిమాండ్‌ను, మంత్రి హోదాలో పట్టుబట్టడంతో ప్రభుత్వం ఆమోదించింది. ఈ మార్పు ఆ మూడు నియోజకవర్గాలకు రాజకీయ ప్రాధాన్యతను పెంచింది. గతంలో శ్రీహరి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే ఈ పేరు మార్పు కోసం సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. తాజాగా మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత.. ఆయన ఈ విషయంలో మరింత పట్టుదలతో వ్యవహరించారు. ఈ ప్రాజెక్టుకు నీటిని మక్తల్ మండలంలోని భూత్‌పూర్ రిజర్వాయర్ బ్యాక్ వాటర్ (వెనుక భాగపు జలాలు) నుంచే తీసుకువెళ్తున్నందున.. పేరులో తమ ప్రాంతమైన మక్తల్‌ను చేర్చడం సమంజసమని ఆయన వాదించారు. మంత్రి శ్రీహరి పట్టుదలకు తలొగ్గిన ప్రభుత్వం.. ఎట్టకేలకు ప్రాజెక్టు పేరును మారుస్తూ అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. ఈ జీవో విడుదల కావడంతో మంత్రి శ్రీహరి తన రాజకీయ పంతాన్ని నెగ్గించుకున్నట్లయింది.

# అయ్యప్ప మాల ధరిస్తే సెలవు పెట్టాల్సిందే..

## ఖాకీ డ్రెస్సులో దీక్ష వస్త్రాలకు నో పర్మిషన్

- తెలంగాణ పోలీసు శాఖ సంచలన నిర్ణయం
- ఎస్సైకి మెమో జారీపై రాజాసింగ్, వీహెచ్‌పీ ఆగ్రహం
- పోలీస్ బాస్ ఆదేశాలపై దుమారం




**హైద్రాబాద్, మహా:** తెలంగాణ పోలీసు శాఖ తాజాగా జారీ చేసిన కొన్ని అంతర్గత ఆదేశాలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. విధుల్లో ఉన్నప్పుడు పోలీసులు మతపరమైన దీక్షలు పాటించడం, యూనిఫామ్ కాకుండా ఇతర వస్త్రధారణ చేయడంపై శాఖాపరమైన ఆంక్షలు విధించడం తీవ్ర దుమారానికి దారితీసింది. ప్రత్యేకించి అయ్యప్ప దీక్షలో ఉన్న ఒక సబ్ఇన్స్పెక్టర్‌కు ఉన్నతాధికారులు మెమో జారీ చేయడంతో ఈ వ్యవహారం రాజకీయ, మతపరమైన రంగు పులుముకుంది. దీనిపై హిందూ సంఘాలు, రాజకీయ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు* మతపరమైన దీక్షల సమయంలో పాటించాల్సిన నియమావళిపై తెలంగాణ పోలీసు శాఖ తీసుకున్న నిర్ణయం ప్రస్తుతం వివాదాస్పదంగా మారింది. విధుల్లో ఉన్నప్పుడు పోలీసులు యూనిఫామ్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, ఒకవేళ దీక్షలు స్వీకరించాలనుకుంటే సెలవులు తీసుకోవాలని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే కాంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న సబ్ఇన్స్పెక్టర్ (ఎస్సై) ఎస్. కృష్ణకాంత్ ఇటీవల అయ్యప్ప దీక్ష స్వీకరించారు. దీక్షా నియమాల్లో భాగంగా ఆయన నల్లటి దుస్తులు ధరించి, గడ్డం పెంచి విధులకు హాజరయ్యారు. యూనిఫామ్ కోడ్ ఉల్లంఘన కింద భావించిన సౌత్ ఈస్ట్ జోన్ అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏడీసీపీ) శ్రీకాంత్, సదరు ఎస్సైకి మెమో జారీ చేశారు. డ్యూటీలో ఉన్నప్పుడు సివిల్ డ్రెస్ వేసుకోవడం, గడ్డం పెంచడం నిబంధనలకు విరుద్ధమని అందులో పేర్కొన్నారు. ఈ ఘటనపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్రంగా స్పందించారు. కేవలం హిందూ పండుగల సమయంలోనే పోలీసు శాఖ ఇలాంటి ఆంక్షలు ఎందుకు విధిస్తుందని ఆయన ప్రశ్నించారు. నిబంధనలు అందరికీ సమానంగా వర్తించాలని, సమాజాన్ని లేదా మతాన్ని బట్టి నిబంధనలు ఉండకూడదని ఆయన హితవు పలికారు. పోలీసు శాఖ అనవసరమైన నిబంధనలతో భక్తుల మనోభావాలను దెబ్బతీస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు విశ్వ హిందూ పరిషత్ తెలంగాణ యూనిట్ కూడా ఈ చర్యను తీవ్రంగా ఖండించింది. అయ్యప్ప దీక్షలో ఉన్న ఎస్సైకి మెమో ఇవ్వడం హిందూ వ్యతిరేక చర్యగా అభివర్ణించింది. మెమో జారీ చేసిన ఏడీసీపీ శ్రీకాంత్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సజ్జనార్‌ను వీహెచ్‌పీ డిమాండ్ చేసింది. పోలీసు ఉన్నతాధికారులు మాత్రం ఈ ఆదేశాలను సమర్థించుకుంటున్నారు. పోలీసులు విధుల్లో ఉన్నప్పుడు క్రమశిక్షణ, యూనిఫామ్ కోడ్ ముఖ్యమని ఏడీసీపీ శ్రీకాంత్ వివరణ ఇచ్చారు. గడ్డం పెంచుకోవడం, బూట్లు లేకుండా సివిల్ డ్రెస్ ధరించి విధులకు హాజరుకావడం నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేశారు. దీక్షలు పాటించే వారి మనోభావాలను గౌరవిస్తామని, అయితే వారు దీక్షా సమయంలో సెలవు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. గతంలో కూడా అయ్యప్ప దీక్షలో ఉన్న పోలీసులు డ్యూటీ చేయరాదంటూ నోటీసులు రావడం వివాదాలకు దారితీసిన విషయం తెలిసిందే. తాజా ఘటనతో మరోసారి సోషల్ మీడియా వేదికగా పోలీసు శాఖ తీరుపై భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి.

## అంగన్ వాడీలకు పిల్లలు వచ్చేలా చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



**భువనగిరి, మహా:** గ్రామంలో ఉన్న పిల్లలందరూ అంగన్వాడికి వచ్చేలా చూడాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అంగన్వాడీ టీచర్ కు సూచించారు. మంగళవారం భువనగిరి మండలం కూనూరు గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు... ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..అంగన్వాడీలో మొత్తం ఎంతమంది పిల్లలు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో ఉన్న ప్రతి పిల్లవాడు అంగన్వాడీ కి వచ్చేలా చూడాలని అంగన్వాడీ టీచర్ కి సూచించారు. అంగన్వాడిలో ఉన్న పిల్లలతో మాట్లాడుతూ పిల్లలు పేర్లు అడిగి తెలుసుకొని, వాళ్ళు చెప్పిన పద్యాలు విని చాలా మంచిగా చెపుతున్నారని పిల్లలకు బిస్కట్స్ అందజేశారు. ప్రతిరోజు పిల్లలకు , గర్భిణి స్త్రీలకు పెట్టే ఆహారాన్ని పరిశీలించారు.అంగన్వాడీలో బరువు తక్కువ ఉన్న పిల్లల బరువు పరిశీలించి వారికి బాలామృతం ప్లస్ ఇస్తున్నారా అడిగి తెలుసుకున్నారు. మంచి పౌష్టిక, న్యూట్రిషన్ ఆహారాన్ని అందించాలన్నారు. గర్భిణి స్త్రీలు రోజు అంగన్వాడీ కి వచ్చి పాలు గుడ్లు తీసుకుంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు మంచి విద్యా బుద్ధులు నేర్పిస్తున్న అంగన్వాడీ టీచర్ ను జిల్లా కలెక్టర్ సన్మానించారు. అనంతరం భువనగిరి మండలం కూనూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మధ్యాన్న భోజనం పథకం కింద విద్యార్థులకి అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం ఈరోజు పెట్టే ఆహారం నాణ్యతతో పెట్టాలన్నారు. పాఠశాల ఆవరణలో మురుగు నీటితో కొంచెం బురదగా ఉన్నందున మట్టి పోసి చదును చేయాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



**యాదగిరిగుట్ట, మహా:** డాక్టర్లు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట మండలం వంగపల్లి పల్లె దవాఖానను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు... విధులకు హాజరు కానీ ఎమ్.ఎల్.ఎచ్.పి నీలిమ కు షోకాజ్ నోటీస్ జారీ చేసిన జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పల్లె దవాఖానలో సిబ్బంది రెగ్యులర్ గా విధులకు వస్తున్నారా లేదా అని ఆరా తీసి ఉన్నత అధికారులకు సమాచారం ఇవ్వకుండా విధులకు హాజరు కానీ ఎమ్.ఎల్.ఎచ్.పి నీలిమ కి షోకాజ్ నోటీస్ జారీ చేశారు.సిబ్బంది అందరూ అందుబాటులో ఉండి వివిధ రకాల సమస్యలు పై ఆసుపత్రి కి వచ్చే పేషెంట్లకు మెరుగైన సేవలందించాలన్నారు. ఆసుపత్రికి వచ్చిన వృద్ధురాలు సోమక్కతో ఎందుకు వచ్చారని కలెక్టర్ అడుగుతూ.. డాక్టర్లు సమయానికి మందులు ఇస్తున్నారా , మంచిగా వైద్యం చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. మహిళ సంఘాల ద్వారా ఇందిరమ్మ చీర తీసుకున్నవా అని అడిగి తెలుసుకొని, వృద్ధురాలు తీసుకోలేదని తెలుపడంతో వెంటనే మహిళ సంఘాల సభ్యులకు చెప్పి సోమక్కకి జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ చీర అందజేశారు. చీర రంగు, నాణ్యత చాలా బాగుందని వృద్ధురాలు ఆనందం వ్యక్తం చేసింది. ఇచ్చిన ఇందిరమ్మ చీర రేపు ధరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు పకడ్బందీగా నిర్వహించాలి...

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



**భువనగిరి, మహా:** గ్రామ పంచాయతీ ఎన్నికల విధులు అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు. మంగళవారం భువనగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడొచ్చిన పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎక్కడ కూడా ఎటువంటి ఆటంకాలు కలగకుండా ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలన్నారు. ఎన్నికల విధులు , బాధ్యతలు, నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలన్నారు.ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని తెలిపారు.ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు.ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని తెలిపారు. తదుపరి కార్యాలయంలో ఉన్న ఎన్నికల సామగ్రిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్పిసిఓ శోభారాణి, మండల స్పెషల్ ఆఫీసర్ శ్యాంసుందర్, ఎంపీడీవో శ్రీనివాస్ రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## సిఎస్సి హెల్త్ టెస్టులను రద్దు చేయాలి

**భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్**



**యాదాద్రి భువనగిరి, మహా:** భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు నిధులతో చేస్తున్న సిఎస్సి హెల్త్ టెస్టులను రద్దు చేయాలని, వెల్ఫేర్ బోర్డ్ స్కీంలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన అనుమతిని ఉపసంహరించుకోవాలని, సహజ మరణానికి ఐదు లక్షలకు పెంచుతూ పెండింగ్ క్లెయిమ్స్ కు వెంటనే నిధులు విడుదల చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, కల్లూరి మల్లేశం, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ముందు భవన నిర్మాణ కార్మిక సంఘం ధర్నా నిర్వహించారు జిల్లా ప్రధాన కార్యదర్శి గొరిగే సోములు అధ్యక్షతన జరిగిన ధర్నాలో నాయకులు మాట్లాడుతూ నిర్మాణ కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న వెల్ఫేర్ బోర్డును ఎత్తివేసే కుట్రలో భాగంగా ప్రమాద మరణానికి 10 లక్షలు, సహజ మరణానికి రెండు లక్షలు పెంచి ఈ స్కీంలతో పాటు శాశ్వత, పాక్షిక అంగవైకల్యంకు సంబంధించిన ఈ నాలుగు సంక్షేమ పథకాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా అమలు చేయాలని జులై 22న రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం. 12 ను విడుదల చేసిందని అన్నారు. విడుదల చేసిన రెండు రోజులకే ప్రైవేటు భీమా కంపెనీలకు 346 కోట్ల రూపాయలను వెల్ఫేర్ బోర్డు నిధులను అక్రమంగా బదిలీ చేశారన్నారు.

అదేవిధంగా కార్మికులకు అవసరం లేకున్నా సిఎస్సి హెల్త్ టెస్టులు చేసి ఇప్పటివరకు 500 కోట్ల రూపాయలు వెల్ఫేర్ బోర్డు ద్వారా దుబారా ఖర్చు చేసిందన్నారు. తక్షణమే హెల్త్ టెస్టులను ఆపేసి కార్మికులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో నెం. 12 ను సవరించాలని అన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొరిగే సోములు మాట్లాడుతూ 60 సంవత్సరాలు పైబడిన నిర్మాణ కార్మికులకు ప్రతినెల పెన్షన్ 5000 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వివాహ, ప్రసూతి కానుకలకు లక్ష చొప్పున పెంచాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డ్ అడ్వైజరీ కమిటీని వెంటనే నియమించి బోర్డు నిధులను కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని కోరారు. వెల్ఫేర్ బోర్డు నిధుల దుర్వినియోగం పై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. 2009 నుండి రెన్యువల్ కానీ 13 లక్షలకు పైగా ఉన్న లేబర్ కార్డులను యుద్ధ ప్రాతిపదికన వెంటనే రెన్యువల్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దాసరి పాండు, మాయ కృష్ణ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ శ్రీరాములు, గొరిగె సోములు, ఏఐటీయూసీ జిల్లా కమిటీ సభ్యులు శోభన్ బాబు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు కూరెల్ల నరసింహ, ఎస్కే శీను, వంగాల మారయ్య, శివకుమార్, ఈశ్వర్, మొగిలి పాక ఎల్లస్వామి,గాదె కృష్ణ ఎఐటియుసి నాయకులు బీరకాయల మల్లేష్, బాబు, పెరబోయిన స్వామి , కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ తనిఖీ ప్రజావేదిక




**వలిగొండ, మహా :** వలిగొండ మండల కేంద్రంలో మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ తనిఖీ ప్రజావేదిక కార్యక్రమంలో పలు గ్రామాల ఉపాధి హామీ తనిఖీ బృందం ప్రజా వేదికలో గ్రామాల వారిగా అభివృద్ధి పనుల వివరాలను వెల్లడించారు ఎంపీడీవో జలంధర్ రెడ్డి వివరాల ప్రకారం 15వ విడత సామాజిక తనిఖీ 24 25 సంవత్సరానికి మొత్తం అయిన ఖర్చు 4.4077894 ఇందులో కూలీలకు వేతన రూపంలో 42587430 మెటీరియల్ రూపంలో 1490464 ఖర్చులు వివరాలు వెల్లడించారు ప్రజా వేదికలో పాల్గొన్న అధికారులు ప్రిసైడింగ్ అధికారి సురేష్ అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జిల్లా విజిలెన్స్ అధికారి మందడి ఉపేందర్ రెడ్డి అంబుడ్స్ మెన్ వీరమల్లు అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి ఆదిత్య వర్ధన్ ఏపీవో పరశురాములు ఎస్ఆర్పి నరేందర్ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు

# హైకోర్టు సంచలన ఆదేశాలు..!

- ఆ 32 పంచాయతీల్లో ఎన్నికలు బంద్
- ములుగు, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల్లోని ఆ గ్రామాలకు మినహాయింపు
- మిగతా చోట్ల యధావిధిగా ఎలక్షన్స్



**ఖమ్మం బ్యూరో, మహా.** రాష్ట్రంలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో హైకోర్టు ఉత్తర్వుల మేరకు కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. న్యాయస్థానం వెలువరించిన తాజా ఆదేశాలను అనుసరించి, రాష్ట్రంలోని కొన్ని నిర్దిష్ట ప్రాంతాలను ప్రస్తుత ఎన్నికల నిర్వహణ నుంచి మినహాయిస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. న్యాయపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకుంటూ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఉత్తర్వుల ప్రభావం ప్రధానంగా ములుగు, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లోని కొన్ని మండలాలపై పడింది. ముఖ్యంగా ములుగు జిల్లా మంగపేట మండలంలోని ఇరవై ఐదు (25) గ్రామ పంచాయతీలను ఈ ఎన్నికల నుంచి పూర్తిగా మినహాయించారు. అలాగే కరీంనగర్ జిల్లా వి.సైదాపూర్ మండలంలోని రెండు (2) పంచాయతీలలో కూడా ఎన్నికలు నిలిపివేశారు. ఇక ఖమ్మం జిల్లా విషయానికి వస్తే, ఏన్కూరు మండలంలోని నాలుగు (4) పంచాయతీలు ,పెనుబల్లి మండలంలోని ఒక (1) గ్రామ పంచాయతీని ఈ జాబితాలో చేర్చారు. ఈ గ్రామాల్లో తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఎన్నికల నిర్వహణ ఉండదని స్పష్టమైంది. అయితే, పైన పేర్కొన్న గ్రామాలు మినహా రాష్ట్రవ్యాప్తంగా మిగిలిన అన్ని చోట్ల ఎన్నికల ప్రక్రియ యధావిధిగా కొనసాగుతుందని అధికారులు స్పష్టం చేశారు. పదవీకాలం ముగిసిన పంచాయతీలకు, అలాగే కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలకు ముందస్తు షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు జరుగుతాయి. ఈ మేరకు ఆయా జిల్లాల యంత్రాంగం ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తోంది. కోర్టు పరిధిలోని అంశాలు పరిష్కారమైన తర్వాత, మినహాయించిన గ్రామాలకు సంబంధించి తదుపరి నిర్ణయం వెలువడే అవకాశం ఉంది.



## దేశం మీద ఇదేనా ఓవైసీ ప్రేమ?

- వందేమాతరం గేయం ఆలపిస్తే నిలబడరా?
- ఓవైసీ కౌన్సిలర్లపై ఎంపీ రఘునందన్ రావు ఫైర్

**హైదరాబాద్, మహా:** జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశాల్లో 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సభలో వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ సమయంలో కొంత మంది ఎంఐఎం సభ్యులు కుర్చీలో నుంచి లేవకపోవడం పట్ల బీజేపీ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే జీహెచ్ఎంసీ కౌన్సిల్ మీటింగ్ అనంతరం మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు మీడియాతో మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ కౌన్సిల్ మీటింగ్‌లో వందేమాతరం గీతం పాడాలని మేయర్‌ని అనుమతి అడిగాం అని తెలిపారు. మేయర్ దానికి ఒప్పుకున్నారు కాంగ్రెస్, బీఆర్ఎస్ సభ్యులు కూడా ఒప్పుకున్నారని క్లారిటీ ఇచ్చారు. కానీ మజ్లిస్ సభ్యులు కనీస గౌరవం లేకుండా వారి కుర్చీల నుంచి లేవలేదని ఆరోపించారు. దేశం స్వాతంత్ర్యం కోసం వందేమాతరం ఉద్యమం చేసి నినాదం ఇస్తే కులం, మతం, ప్రాంతం చూడకుండా ఉద్యమం చేశారని వివరించారు. కానీ మజ్లిస్ సభ్యులు దానికి మతం రంగు పూస్తున్నారని మండిపడ్డారు. వారిపై చర్యలు తీసుకోవాలని మేయర్ ను కోరినట్లు వెల్లడించారు. పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న ఓవైసీ బారిష్టర్ కదా.. దేశం మీద ఇదేనా మీ ప్రేమ అని ప్రశ్నించారు. బిహార్‌లో మజ్లిస్ కాంగ్రెస్‌కు ఎందుకు మద్దతు ఇవ్వలేదో ఓవైసీని అడగండని ఎంపీ కీలక వ్యాఖ్యలు చేశారు.



**అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేసిన**

## ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

**వలిగొండ, మహా :** వలిగొండ మండలంలోని వివిధ గ్రామాలలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం ఎస్డిఎఫ్ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంగళవారం ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో గతంలో ఎన్నడు లేని విధంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా నాయక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి వలిగొండ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య నాయకులు చిట్టేడి జనార్ధన్ రెడ్డి వెంకట్ పాపిరెడ్డి బోళ్ల శ్రీనివాస్ చెరుకు శివయ్య బుర్ర నరసింహ కాసుల వెంకన్న బత్తిని లింగయ్య సహదేవ్ సురేందర్ బత్తిని సత్యానారాయణ సుక్క ముత్యాలు తదితరులు పాల్గొన్నారు

## చీర మాత్రమే కాదు.. రూ.60 వేలు ఇచ్చి సారె పెట్టాల్సిందే..

- పట్టణ ప్రాంతాల్లో చీరలు లేవు, వడ్డీలేని రుణాలు లేవు
- ఓట్ల కోసం రేవంత్ రెడ్డి సంకేమ పథకాలు ఇస్తున్నారు
- మాజీ మంత్రి హరీశ్ రావు కీలక వ్యాఖ్యలు



**సిద్దిపేట, మహా:** ఒక్క ఏడాదికి మాత్రమే చీర ఇచ్చి సారె పెట్టిన అని అంటున్నారని.. కానీ మహాలక్ష్మి పథకం ద్వారా ఇవ్వాల్సిన రూ.60 వేలు ఇచ్చి సారె పెట్టాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రతి బతుకమ్మ పండుగకు 18 ఏండ్లు నిండిన కోటి 30 వేల మహిళలకు చీరలు అందించారని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్‌హెచ్‌జీ గ్రూప్‌లో ఉన్న సుమారు 40 లక్షల మందికి మాత్రమే చీరలు ఇస్తున్నారని విమర్శించారు. మంగళవారం కలెక్టరేట్ లో సిద్దిపేట నియోజకవర్గ స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..సిద్దిపేట జిల్లాలో మూడు లక్షల 83 వేల మంది మహిళలు ఉంటే లక్ష 99 వేల మందికి మాత్రమే చీరలు ఇస్తున్నారన్నారు.

**స్త్రీ నిధికి కూడా వడ్డీలేని రుణాలు ఏవీ?**

పట్టణ ప్రాంతాల్లో చీరలు లేవు, వడ్డీలేని రుణాలు లేవని మాజీ మంత్రి హరీశ్ వ్యాఖ్యలు చేశారు. మహిళా సంఘాలు రూ. 25 వేల కోట్ల రుణాలు తీసుకుంటే రూ.5 వేల కోట్లకు మాత్రమే వడ్డీలేని రుణం వస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 20 పైసలు ఇస్తూ 80 పైసలు ఎగబడుతోందని.. మొత్తం డబ్బులకు వడ్డీలేని రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్త్రీ నిధికి కూడా వడ్డీలేని రుణాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం జిల్లాలోని మహిళ సంఘాలకు ఒక్క ఆర్టీసీ బస్సులు ఇవ్వలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ఇస్తామని నేటికి ఒక్క మెగావాట్ పవర్ ఎక్కడా కూడా పెట్టలేదని విమర్శించారు. కేసీఆర్ పండుగ పండగకి సంక్షేమ పథకాలు ఇస్తే రేవంత్ రెడ్డి ఓట్లకు సంకేమ పథకాలు ఇస్తున్నారంటూ మాజీ మంత్రి హరీశ్ రావు దుయ్యబట్టారు.

## ఐబొమ్మ రవిది ఓవర్ కాన్ఫిడెన్స్

- భార్యకేం సంబంధం లేదు.. ఆమె పట్టించలేదు
- వెబ్3 ద్వారా పైరసీ చేస్తే పట్టుకోవడం చాలా కష్టం
- రవి నుంచి రాబట్టినట్లు వివరాలు సైబర్‌క్రైమ్ అడిషనల్ సీపీ శ్రీనివాస్ వెల్లడి



**హైదరాబాద్, మహా:** ఐ బొమ్మ కేసుకు సంబంధించి నిందితుడు ఇమంది రవి నుంచి కీలక వివరాలు రాబట్టినట్లు సైబర్‌క్రైమ్ అడిషనల్ సీపీ శ్రీనివాస్ మీడియాకు తెలిపారు. ఐబొమ్మ వెబ్‌సైట్‌ను రవి మరో కంపెనీ నుంచి హోస్ట్ చేస్తున్నట్లు వెల్లడించారు. డొమైన్‌ను 'ఎన్‌జల' కంపెనీలో రిజిస్టర్ చేసినట్లు తెలిపారు. ఐబొమ్మ వెబ్‌సైట్ వివరాలను మంగళవారం ఆయన మీడియాకు వెల్లడించారు. కంటెంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా రవి సినిమాలు పోస్ట్ చేసినట్లు ప్రకటించారు. 'ఐ బొమ్మ, బప్పం వెబ్‌సైట్ల ద్వారా రవి సినిమాలు పోస్ట్ చేసేవాడు. ఆయా వెబ్‌సాఫ్ట్‌వేర్‌లో రీడైరెక్ట్ స్క్రిప్ట్ రాశాడు. తద్వారా గేమింగ్, బెట్టింగ్ వెబ్‌సైట్లకు వెళ్తుంది. ఇప్పటికీ మరికొన్ని పైరసీ వెబ్‌సైట్లు నడుస్తూనే ఉన్నాయి. మూవీరూల్జ్, తమిళ్‌ఎంవీ లాంటి పలు పైరసీ వెబ్‌సైట్లు ఇప్పటికీ నడుస్తున్నాయి. ఆయా వెబ్‌సైట్ల నిర్వాహకులను పట్టుకునే ప్రయత్నం చేస్తున్నాం. ఐబొమ్మ పాపులర్ అయ్యాక.. దాని పేరును చాలా మంది వాడుకుంటున్నారు. సినిమా సమీక్షలకు ఆ వెబ్‌సైట్ పేరు వాడుకుంటున్నారు. ఇమంది రవి రూ.20 కోట్ల వరకు సంపాదించినట్లు తెలిసింది. భవిష్యత్‌లో వెబ్3 టెక్నాలజీ రాబోతోంది. దాని ద్వారా పైరసీ చేస్తే.. పట్టుకోవడం చాలా కష్టం. ఐబొమ్మ రవి ఓవర్ కాన్ఫిడెన్స్‌తో ఉన్నాడు. రవి భార్య మాకు సమాచారం ఇచ్చిందన్న వార్తలు అవాస్తవం. ఆయన భార్యను మేం విచారించలేదు. పైరసీ వ్యవహారం దర్యాప్తు చాలా సంక్లిష్టతతో కూడిన వ్యవహారం. ఐ బొమ్మ రవి ఒంటరి.. వారానికో దేశం తిరిగేవాడు. ఈజీ మనీకి అలవాటు పడ్డాడు. లక్ష డాలర్లు వెచ్చించి కరేబియన్ దీవుల పౌరసత్వం కొన్నాడు. రవి వెబ్‌సైట్లకు నిఖిల్ అనే మరోవ్యక్తి పోస్టర్లు డిజైన్ చేసేవాడు. మన చట్టాల ప్రకారం ఇక్కడ విదేశీయులు నేరం చేసివుంటే.. అది నేరమే. నేరగాళ్ల అప్పగింతపై మనకు పలుదేశాలతో సంబంధాలున్నాయి' అని శ్రీనివాస్ వివరించారు.

## జాతీయ కబడ్డీ పోటీలకు తెలంగాణ జట్ల ఎంపిక..

**హర్యానా వెళ్లనున్న బాలబాలికల జట్లు**




**హైదరాబాద్, మహా:** హర్యానా వేదికగా జరగనున్న 35వ సబ్ జూనియర్ నేషనల్ కబడ్డీ ఛాంపియన్షిప్‌లో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర బాలబాలికల జట్లను అధికారికంగా ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాచుపల్లిలోని కాసాని కబడ్డీ అకాడమీలో నిర్వహించిన ఎంపిక పోటీలలో ప్రతిభ కనబరిచిన 14 మంది బాలురు, 14 మంది బాలికలను తుది జట్టుకు ఎంపిక చేశారు. ఎంపికైన ఈ క్రీడాకారులు నవంబర్ 27వ తేదీ నుండి 30వ తేదీ వరకు హర్యానాలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్ ఎంపికైన క్రీడాకారులను అభినందిస్తూ వారికి స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం. మహేందర్ రెడ్డి, ప్రముఖ భారత కబడ్డీ కోచ్ శ్రీనివాస్ రెడ్డి, సెలక్షన్ కమిటీ సభ్యులు కురుమూర్తి, ప్రశాంత్, సుధాకర్ రావు, తిరుపతి రెడ్డిలతో పాటు కోచ్‌లు, మేనేజర్లు పాల్గొన్నారు. బాలుర విభాగంలో ఎంపికైన జట్టులో సూర్యాపేట నుండి వరుణ్, హైదరాబాద్ నుండి రాఘవేంద్ర, కిరణ్, దివాకర్, మహబూబ్ నగర్ నుండి గౌతమ్, మేడ్చల్ నుండి రాకేష్, సునిల్, ములుగు నుండి శేషు, నారాయణపేట్ నుండి శ్రీకాంత్, హనుమకొండ నుండి మహ్మద్ ఆఫ్రోజ్, వికారాబాద్ నుండి రమేష్, కరీంనగర్ నుండి విష్ణువర్ధన్, సంగారెడ్డి నుండి పవిత్, జనగాం నుండి కార్తిక్ స్థానం దక్కించుకున్నారు. బాలికల విభాగంలో ఎంపికైన వారిలో నాగర్ కర్నూల్ నుండి నందిని, నల్గొండ నుండి అఫా, సాయి అభిగ్న, ఆదిలాబాద్ నుండి హరిప్రియా, జనగాం నుండి సింధు, ఖమ్మం నుండి బండాల హనీ, అంజు శ్రీ, రంగారెడ్డి నుండి మేఘనా, సాన్వి రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం నుండి స్నేహ ప్రియా, నిహారిక, వరంగల్ నుండి సంజన శ్రీ, నిజామాబాద్ నుండి గౌతమి, కరీంనగర్ నుండి కీర్తన ఉన్నారు. వీరంతా జాతీయ స్థాయిలో రాణించి రాష్ట్రానికి పేరు తేవాలని అసోసియేషన్ ప్రతినిధులు ఆకాంక్షించారు.

## ఇండియాకు బూడిద మేఘాలు

**డీజీసీఏ కీలక ఆదేశాలు**




**న్యూఢిల్లీ:** Ethiopia volcano eruption: ఇథియోపియాలో అకస్మాత్తుగా పేలిన బాంబుల అగ్నిపర్వత విస్ఫోటనం ప్రపంచ వ్యాప్తంగా దిగ్భ్రాంతిని రేపింది. దాదాపు 500 మీటర్ల ఎత్తులో ఉన్నహేలీ గుబ్బి అగ్నిపర్వతం 12,000 సంవత్సరాల తర్వాత పేలింది. దీంతో దాదాపు 14 కి.మీ (45,000 అడుగులు) ఎత్తులో పెద్ద బూడిద మేఘాన్ని ఉత్పత్తి చేసి ఎర్ర సముద్రం మీదుగా తూర్పు వైపు వ్యాపించింది. ఫలితంగా సమీపంలోని పర్యాటక ఆకర్షణ అయిన అఫ్దేరా గ్రామం బూడిదలో కూరకుపోయింది. అగ్నిపర్వతం పేలిన తర్వాత తనకు పెద్ద శబ్దం వినిపించిందని, దానిని షాక్ వేవ్ అని అభివర్ణించానని అఫర్ ప్రాంత నివాసి అహ్మద్ అబ్దేలా అన్నారు.

ఇది ఇతర ప్రాంతాలను కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. ముఖ్యంగా యెమెన్, ఒమన్, పాకిస్తాన్, భారతదేశంలోని కొన్ని ప్రాంతాలపైకి కదులుతోంది. అసలే కాలుష్య కాసారంగా మారిపోయిన దేశ రాజధాని నగరం ఢిల్లీని కూడా తాకవచ్చని వాతావరణ (IMD) నిపుణులు అంచనా. బూడిద మేఘాలు ఇండియా మీదుగా చైనా వైపు పయనిస్తాయని, మంగళవారం రాత్రి 7.30 గంటలకు భారతదేశ గగనతలం నుండి నిష్క్రమిస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఇవి గుజరాత్, ఢిల్లీఎన్‌సిఆర్, రాజస్థాన్, పంజాబ్ మరియు హర్యానాపై తాకవచ్చని, దీంతో అక్కడి కాలుష్య నాణ్యత మరింత దిగజారిపోవచ్చని IMD తెలిపింది.

## డీజీసీఏ కీలక ఆదేశాలు

విమానయాన నియంత్రణ సంస్థ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (DGCA) విమానయాన సంస్థలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. అగ్నిపర్వత బూడిద ప్రభావిత ప్రాంతాలు , విమాన ఎత్తులను ఖచ్చితంగా నివారించాలని అత్యవసర కార్యాచరణ హెచ్చరికను జారీ చేసింది. విమాన ప్రణాళిక, రూటింగ్ , ఇంధన పరిగణనలను తదనుగుణంగా సర్దుబాటు చేసుకోవాలని సంస్థలను కోరింది. "ఇంజిన్ పనితీరు క్రమరాహిత్యాలు లేదా క్యాబిన్ పొగ/వాసనతో సహా" ఏదైనా అనుమానిత బూడిద సంఘటనను వెంటనే నివేదించాలని విమానయాన సంస్థలకు ఆదేశించింది. ముందు జాగ్రత్తగా ఎయిరిండియా, ఆకాశ ఎయిర్ తమ విమానాలను రద్దు చేశాయి. కొన్ని ప్రదేశాలకు ఎయిరిండియా సోమ, మంగళవారం 11 విమానాలను రద్దు చేసింది. అలాగే జెడ్డా, కువైట్ ,అబుదాబి వంటి మధ్యప్రాచ్యంలోని కొన్ని ప్రదేశాలకు షెడ్యూల్ చేసిన విమానాలను అకాసా రద్దు చేసింది.

మహా పత్రిక 04
బుధవారం, హైదరాబాద్ | 26-11-2025
WWW.MAHAADAILY.COM




# టీ20 ప్రపంచకప్ 2026 షెడ్యూల్ వచ్చేసిందోచ్

## ఫిబ్రవరి 7 నుండి షురూ

### ఫిబ్రవరి 15న కొలంబో వేదికగా హైఓల్టేజ్ మ్యాచ్

### ప్రపంచకప్‌కు అంబాసిడర్‌గా రోహిత్ శర్మ

### గ్లోబల్ ట్రోఫీ టూర్ డిసెంబర్ 1 నుంచి ప్రారంభం

**మహా :** క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న టీ20 ప్రపంచకప్ 2026 షెడ్యూల్ వచ్చేసింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు టోర్నీ జరగనుంది. ఇందులో భారత్, పాకిస్థాన్ జట్లు ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. ఫిబ్రవరి 15న కొలంబో వేదికగా ఈ హై వోల్టేజ్ మ్యాచ్ జరగనుంది. మొత్తంగా 20 జట్లు ఈ టోర్నీలో పాల్గొంటాయి. భారత్‌లోని ఐదు, శ్రీలంకలోని మూడు వేదికల్లో మ్యాచ్‌లు జరుగుతాయి. ఇక లీగ్ దశలో మరోసారి భారత్ పాక్ తలపడనున్నాయి. ఈ రెండు జట్లూ ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. ఫిబ్రవరి 15న కొలంబో వేదికగా భారత్, పాక్ మ్యాచ్ జరగనుంది. భారత్, శ్రీలంక ఆతిథ్య దేశాలుగా ఫిబ్రవరి 7న ఈ మెగా ఈవెంట్ ప్రారంభం కానుంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్‌కు రోహిత్ శర్మ అంబాసిడర్‌గా వ్యవహరించనున్నాడు. భారత్‌లోని 5 వేదికల్లో టోర్నీ జరగనుంది. అహ్మదాబాద్, ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై, ముంబైలో ఈ మ్యాచ్‌లు జరుగుతాయి. శ్రీలంకలోని మూడు వేదికలు ఈ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి.




## 20 జట్లు బరిలోకి..

క్రితం సారి మాదిరిగానే ఈసారి కూడా టోర్నీలో 20 జట్లు భాగం కానున్నాయి. ఇందులో భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్, యూఏఈ, ఒమన్, వెస్టిండీస్, యూఎస్ఏ, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, నమీబియా, జింబాబ్వే, ఐర్లాండ్, ఇంగ్లాండ్, నెదర్లాండ్స్, ఇటలీ, నేపాల్, పాకిస్థాన్ ఉన్నాయి. ముంబైలో జరిగిన షెడ్యూల్ విడుదల కార్యక్రమంలో భారత స్టార్ బ్యాటర్, మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, భారత టీ20 జట్టు సారథి సూర్యకుమార్ యాదవ్, భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ పాల్గొన్నారు. భారత్‌కు 2024 ప్రపంచ కప్ సాధించిన పెట్టిన రోహిత్ శర్మను వచ్చే ఏడాది జరిగే టీ20 ప్రపంచకప్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించారు. ఇక గ్లోబల్ ట్రోఫీ టూర్ డిసెంబర్ 1 నుంచి ప్రారంభం కానుంది.

## వేదికలు, ముఖ్య మ్యాచ్‌లు

ఈ ప్రపంచ కప్ మ్యాచ్‌లు భారత్, శ్రీలంకలోని పలు వేదికల్లో జరగనున్నాయి. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం, కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్, ముంబైలోని వాంఖడే స్టేడియం వంటి ప్రధాన స్టేడియాలు మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియం అయిన నరేంద్ర మోడీ స్టేడియంలో టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్, ఫైనల్ మ్యాచ్ నిర్వహించనున్నారు.

### భారత షెడ్యూల్:

ఫిబ్రవరి 7- యూఎస్ఏతో ముంబై వేదికగా
ఫిబ్రవరి 12-నమీబియాతో ఢిల్లీ వేదికగా
ఫిబ్రవరి 15- పాకిస్థాన్‌తో కొలంబో వేదికగా
ఫిబ్రవరి 18- నెదర్లాండ్స్‌తో అహ్మదాబాద్ వేదికగా

### ప్రస్తుత నివేదికల ప్రకారం

## గ్రూపుల వివరాలు

**గ్రూప్ A:** భారత్, పాకిస్థాన్, నెదర్లాండ్స్, నమీబియా, యూఎస్ఏ.
**గ్రూప్ B:** శ్రీలంక, ఆస్ట్రేలియా, జింబాబ్వే, ఐర్లాండ్, ఒమన్.
**గ్రూప్ C:** ఇంగ్లాండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, నేపాల్, ఇటలీ.
**గ్రూప్ D:** దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, ఆఫ్ఘనిస్తాన్, యూఏఈ, కెనడా.

### CC T20 వరల్డ్ కప్ విజేతల జాబితా (2007–2024)

| సంవత్సరం | ఆతిథ్య దేశం | విజేత | రన్నరప్ |
|---|---|---|---|
| 2007 | దక్షిణాఫ్రికా | భారతదేశం | పాకిస్తాన్ |
| 2009 | ఇంగ్లాండ్ | పాకిస్తాన్ | శ్రీలంక |
| 2010 | వెస్టిండీస్ | ఇంగ్లాండ్ | ఆస్ట్రేలియా |
| 2012 | శ్రీలంక | వెస్టిండీస్ | శ్రీలంక |
| 2014 | బంగ్లాదేశ్ | శ్రీలంక | భారత్ |
| 2016 | భారత్ | వెస్టిండీస్ | ఇంగ్లాండ్ |
| 2021 | UAE/ఒమన్ | ఆస్ట్రేలియా | న్యూజిలాండ్ |
| 2022 | ఆస్ట్రేలియా | ఇంగ్లాండ్ | పాకిస్తాన్ |
| 2024 | వెస్టిండీస్ & USA | భారతదేశం | దక్షిణాఫ్రికా |

### ముఖ్యమైన విషయాలు

- భారతదేశం 2007 & 2024లో రెండు సార్లు ఛాంపియన్‌గా నిలిచింది.
- వెస్టిండీస్ మరియు ఇంగ్లాండ్ తలా రెండు సార్లు టైటిల్ గెలిచాయి.
- 2024లో తొలిసారి USA ఆతిథ్య దేశంగా టోర్నమెంట్ నిర్వహించడంలో భాగమైంది.

# ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు

**నిర్మాణాలపై ఎమ్మార్వోకి ఫిర్యాదు చేసిన గ్రామస్తులు**



**రాజేంద్రనగర్ , మహా :** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధి తొండుపల్లి రెవెన్యూ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలోని ప్రభుత్వ ఫ్లాట్ ను అక్రమంగా ఆక్రమించి నిర్మాణాలు తలపెట్టారు. ప్రభుత్వ ఫ్లాట్లు ను ఆక్రమించిన వారి నుండి కాపాడాలని మండల రెవిన్యూ కార్యాలయంలో ఎమ్మార్వో రవీందర్ దత్ ని కలిసి గ్రామస్థుల మంగళవారం పిర్యాదు చేశారు. శంషాబాద్ మున్సిపాలిటీ లోని 10 వార్డు తొండుపల్లి గ్రామం లోని ఇందిరమ్మ కాలనీ లో 2009 లో ఆనాటి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల కోసం లే ఔట్ చేసి లబ్దిదారులకు ఫ్లాట్లను కేటాయించింది. ఇలా కేయించిన ఫ్లాట్లు కాకుండా మిగిలిన 24 ఫ్లాట్లు ఎవ్వరికి కేటాయించకుండా ప్రభుత్వం అధీనంలో ఉన్నాయి. కొంతమంది ప్రజా ప్రతినిధులు, బడా బాబులు అదునుగా చూసి అందరూ కలిసి వీటిని కబ్జా చేసి రాత్రికి రాత్రే నిర్మాణాలు చేపట్టారు. ఈ విషయం పై గ్రామ పెద్దలు, ప్రజలు కలిసి మండల ఎమ్మారో కి పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వోకి వినతి పత్రం ఇచ్చి తక్షణమే నిర్మాణాలు ఆపి వెంటనే కబ్జాదారులను అక్కడినుండి తొలగించాలని కోరారు. ఎమ్మార్వో సానుకూలంగా స్పందిస్తూ వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తొండుపల్లి మాజీ సర్పంచ్ కొమ్మగంటి అంజయ్య, పేదిరిపాటి సుధాకర్, భాత్కు శ్రీనివాస్, రాచమళ్ళ జయసింహ,తుప్పర అశోక్, రాచమళ్ళ రాజు గ్రామస్థులు తదితరులు.

# ఆర్టీఓ అధికారుల నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి



**మొయినాబాద్ మహా:** రోడ్డు రవాణ శాఖ నిబంధనలు పాటించని వాహనాలపై చర్యలు తప్పవని రంగారెడ్డి జిల్లా రోడ్డు రవాణ శాఖ సీఐ నవీన్ హెచ్చరించారు. మంగళవారం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి పోలీ స్టేషన్ ముందు ఆర్టీఓ అధికారులు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రైవేటు కళాశాలకు చెందిన బస్సుల్లో నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులకు ఎక్కించుకుని తీసుకవెళ్తున్న బస్సులకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఆర్టీఓ సీఐ నవీన్ మాట్లాడుతూ ప్రైవేటు కళాశాలలకు చెందిన బస్సులు నిబంధనలు పాటించాలని ఫిట్నెస్ సరిచూసుకొని రోడ్డుపై ప్రయాణించాలని.. అదే విధంగా ప్రైవేటు బస్సుల్లో ప్రమాదాలు జరిగే సమయంలో ఎమెర్జెన్సీ తలుపులు తెరిచే విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బస్సుల్లో విద్యార్థులను ఎక్కించాలని తెలిపారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు రాక పోకలు చేసే వాహనాలు ఖచ్చితంగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని సూచించారు. ఆర్టీఓ అధికారులకు సహకరించి రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కృషి చేయాలని తెలిపారు.

# ఫార్మ రంగంలో పరిశోధనలు జాతీయ అభివృద్ధికి కీలకం

**చైతన్య డీమ్డ్ టూబి యూనివర్సిటీ రిజిస్టర్ యం.రవీందర్**



**మొయినాబాద్, మహా:** ఫార్మరంగంలో పరిశోధనలు జాతీయ అభివృద్ధికి అత్యంత కీలకమని చైతన్య డీమ్డ్ టూబీ యూనివర్సిటీ రిజిస్టర్ యం. రవీందర్ పేర్కొన్నారు. మంగళవారం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ లో గల చైతన్య డీమ్డ్ టూబీ యూనివర్సిటీలో ఫార్మసీ విభాగంలో స్రవంతి గండు 'బయోఅనలిటికల్ మెథడ్ డెవలప్మెంట్ అండ్ వాలిడేషన్ ఫర్ ది డిటెర్మినేషన్ ఆఫ్ సెలెక్టెడ్ అంటి హైపెర్టెన్సివ్ యాంటీ వైరల్ డ్రగ్స్ అండ్ ఇట్స్ ఫార్మాస్యూటికల్ ఫార్ములేషన్స్ బై యూపిఎల్ సీ అండ్ యల్ సీయంయస్, యంయస్"అనే అంశంపై చేసిన పరిశోధన సిద్ధాంతానికి స్రవంతి గండుకు పి.హెచ్.డీ (డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ) లభించగా... యూనివర్సిటీ చైతన్య డీమ్డ్ టూబీ యూనివర్సిటీ రిజిస్టర్ యం. రవీందర్ చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ పరిశోధన ఆచార్య డాక్టర్ కుమారస్వామి గండ్ల పర్యవేక్షణలో జరిగింది. దీంతో స్రవంతి గండును యూనివర్సిటీ ఛాన్సలర్, ఫౌండర్ డాక్టర్ సిహెచ్.వి.పురుషోత్తం రెడ్డి, డైరెక్టర్ ఆఫ్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సిహెచ్. సాత్విక రెడ్డిలు అభినందించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ రిజిస్టర్ యం.రవీందర్ మాట్లాడుతూ.. ఫార్మసీ విభాగంలో పరిశోధనలు జాతీయ అభివృద్ధికి కీలకమైందని, ఇది యూనివర్సిటీ గొప్ప గర్వకారణమన్నారు. విద్యా పరిశోధన సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని, ప్రజల ఆరోగ్య అభివృద్ధికి దోహదపడేలా ఉండాలని ఆయన పేర్కొన్నారు. చైతన్య యూనివర్సిటీ ఫార్మసీ విభాగం సమాజానికి అవసరమైన స్వతంత్రమైన పరిశోధనలను ప్రోత్సహిస్తూ.. ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ రీసెర్చ్ డెవలప్మెంట్ ఆచార్య క్రిస్టోఫర్, అడ్మినిస్ట్రేటివ్ ఆచార్య ఎ.రాజు, జి.కుమారస్వామి, బి. రాజేందర్ రెడ్డి, డాక్టర్ నీలవేణి, డాక్టర్ శ్రీనివాస్, అసిస్టెంట్ రిజిస్టర్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గాదె రాంబాబు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ల సేవలు ప్రశంసనీయం

**డాక్టర్ గడ్డం మహేంద్ర కుమార్ రెడ్డి**



**ఆమనగల్లు, మహా:** లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు , కందుకూర్, హైదరాబాద్ బాలాజీ నగర్ క్లబ్బుల సంయుక్త ఆధ్వర్యంలో పిడిజి లయన్ జి చెన్న కిషన్ రెడ్డి ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జిల్లా గవర్నర్ డా. జి మహేంద్ర కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా లయన్స్ జిల్లా గవర్నర్ డాక్టర్ గడ్డం మహేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో లయన్స్ క్లబ్ సేవలు విస్తృతం చేశామని ఈ సేవా కార్యక్రమాలను పేద ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయా గ్రామాలలో అవసరం ఉన్న క్యాంపులను గుర్తించి యువత తమ దృష్టికి తీసుకొస్తే శిబిరాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సందర్భంగా టీడీజీ చిన్న కిషన్ రెడ్డి క్యాంపు నిర్వాహకులు మాట్లాడుతూ తమ తండ్రి వెంకట్ రాజిరెడ్డి జ్ఞాపకార్థం కందుకూరు మండలంలో కడ్తాల మండల కేంద్రంలో విస్తృతంగా అన్నప్రసాద ము, అంబలి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. శ్రీ సత్య సాయి బాబా వంద సంవత్సరాల కార్యక్రమాన్ని సైతం కర్తాల్లో అన్నదానం , దుప్పట్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. లయన్స్ క్లబ్ చేపట్టే సేవా కార్యక్రమాలను పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.679 మంది గ్రామస్తులకు సేవలు అందించారు. స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులు 150 మందికి కంటి, దంత వైద్య పరీక్షలు నిర్వహించి గ్రామస్తులకు విద్యార్థులకు దాదాపు లక్ష యాభైవేల రూపాయల విలువైన వైద్య సేవలు మరియు మందులను పంపిణీ చేశారనీడాక్టర్లు వెంకట్ రెడ్డి, కృష్ణ,మహేష్ రెడ్డి ఈ మెగా హెల్త్ క్యాంప్ 8 రకాల వైద్య సేవలు అందించారు. జనరల్ మెడిసిన్, డయాబెటిక్,గుండె వ్యాధి, ఆర్తో ,చెవి ముక్కు గొంతు, ఎముకల వ్యాధి కంటి వ్యాధి, మొదలైన వైద్య సేవలను డాక్టర్లు డా. వి దామోదర్ రెడ్డి డాక్టర్ వెంకట్ రెడ్డి డాక్టర్ మహేశ్వర్ రెడ్డి డాక్టర్ ఈ కృష్ణ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ హరీష్ రెడ్డి, కంటి వైద్యులు ఎం చంద్రశేఖర్ డయాబెటిక్ వి సంపత్ కుమార్ వైద్య సేవలు అందించరాని ఆమనగల్లు క్లబ్ పి ఆర్ ఓ పాష తెలిపారు.ఈ కార్యక్రమంలో పిడిజి లు ఎ.నటరాజ్, జూలూరి రమేష్ బాబు, ఎస్.నరేందర్ రెడ్డి, ఎస్. రాధాక్రిష్ణ, వై.ఎం.ధర్ , జిల్లా ఫస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సురేష్ జగ్నాని, డిస్టిక్ సెకండ్ వైస్ గవర్నర్ డాక్టర్ శశికాంత్ , జిల్లా క్యాబినెట్ సెక్రెటరీ తాళ్ల అంజయ్య, జిల్లా క్యాబినెట్ ట్రెజరర్ బిఆర్ రామ్ రెడ్డి, జిల్లా ఫైనాన్స్ అడ్వైసర్ ఎం.వి.చారి, ఆర్ సి .జనార్ధన్ రెడ్డి , జెడ్సీ జూలూరు లింగయ్య, జిల్లా చైల్డ్ క్యాన్సర్ అవేర్నెస్ కోఆర్డినేటర్ వి.బిక్షపతి, రీజియన్ సెవెన్ జిల్లా సెక్రెటరీ ఏ మహేందర్ రెడ్డి, స్థానిక లయన్ సభ్యులు జి అమరేందర్ రెడ్డి, జి చెన్న కిషన్ రెడ్డి ,జి లక్ష్మీ నరసింహ రెడ్డి , కందుకూర్ క్లబ్ పి ఎస్ టి లు సురసాని విట్టల్ రెడ్డి, తీగల జగదీశ్వర్ రెడ్డి, కే వెంకటేశ్వర్ల గుప్తా, ఆమనగల్లు పి ఎస్ టి లు కె గోవర్ధన్ రెడ్డి , గంప శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ బాలాజీ నగర్ పి ఎస్ టి లు జి వెంకట్ రెడ్డి, జి రంగారెడ్డి, ధీరజ్ రెడ్డి, జిల్లా నాయకులు,జూలూరు రమేష్, బండల రామచంద్రారెడ్డి, బాలకృష్ణ, సుధీర్ రెడ్డి, కొర్వి వెంకటయ్య,పసుల లక్ష్మారెడ్డి, వెంకటరెడ్డి, యాదయ్య,చేగురి వెంకటేష్, బిచ్చ నాయక్, ఓంకారం ,రామ్ రెడ్డి,వెంకట్, గంప వెంకటేష్,పి ఆర్ ఓ పాషా, కృష్ణమూర్తి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# శంషాబాద్ మండల్ సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు

**రాజేంద్రనగర్, మహా ;** శంషాబాద్ మండలంలోని పలు గ్రామాల సర్పంచ్ల రిజర్వేషన్లను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మున్ని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శంషాద్ మండలంలోని 21 గ్రామాల సర్పంచుల రిజర్వేషన్లు.. 1) అలీ కోల్ తండా, ఎస్టీ జనరల్, 2) బోటి గూడ, ఎస్సీ జనరల్, 3) చౌదర్ గూడా, బీసీ ఉమెన్, 4) జూకల్, అన్ రిజర్వ్ డ్ జి, కేటగిరీ. 5)కాచారం, బీసీ జనరల్. 6) కవ్వగూడ, అన్ రిజర్వ్ డ్ డబ్ల్యూ, కేటగిరి. 7) మదన పల్లి ,అన్ రిజర్వ్ డ్ డబ్ల్యు కేటగిరీ.8) మదనపల్లి, 9) కొత్త తండా ఎస్టి ఉమెన్. 10)మల్కారం,అన్ రిజర్వ్ డ్ జి, కేటగిరీ,11) ముచ్చింతల్, ఎస్సీ జనరల్.12) నానాజీపూర్, ఎస్సీ ఉమెన్, 13) నర్కుడా బీసీ జనరల్. 14) పాలమకులా,అన్ రిజర్వ్ డ్ జీ, కేటగిరీ ,15) పెద్ద షాపూర్,,అన్ రిజర్వ్ డ్ డబ్ల్యు, ఉమెన్,16) పెద్ద షాపూర్ తాండ ఎస్టీ జనరల్,17) పెద్ద తూప్పారా ,అన్ రిజర్వ్ డ్ డబ్ల్యు, 18) పెద్ద తూప్పారా తాండ, ఎస్టీ జనరల్, 19) పిల్లోని గూడ, ఎస్సీ ఉమెన్, 20) రామాంజపూర్, ఎస్టి ఉమెన్, 21) సుల్తాన్ పల్లి , అన్ రిజర్వ్ డ్,జీ,కేటగిరీ.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**భువనగిరి ఎంపీ శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** వడ్డీలేని రుణాలతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, మహిళల ఉన్నతితెలంగాణ ప్రగతి అని, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలో గల ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని శాస్త్ర గార్డెన్ లో నిర్వహించిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.

**మహిళల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ...**

ఈ సందర్భంగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ... ప్రభుత్వం మహిళల సంక్షేమానికి, అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తూ వ్యాపార రంగాలలో రాణించే విధంగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం మహిళల సంక్షేమం దృష్ట్యా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్డీలేని రుణాల పథకం మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. నియోజకవర్గ పరిధిలోని గత ప్రభుత్వం ఫార్మాసిటీ కోసమని సేకరించిన భూములలో ఫార్మాసిటీని రద్దుచేసి, ప్రజా ఉపయోగకరమైన కార్యక్రమాలకు ఉపయోగించడం జరుగుతుందని ఎంపీ తెలిపారు.

**ఏకగ్రీవం అయిన గ్రామానికి కోటి రూపాయలు...**

స్థానిక శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి అంటూ మహిళలకు వడ్డీ లేని రుణాలు అందజేయడం జరుగుతుందని, మహిళలు స్వయం సంపాదక శక్తులుగా ఎదగాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న కృషి దేశ చరిత్రలోనే నిలిచిపోతుందని ఆయన కొనిఆడారు. వచ్చే సర్పంచ్ ఎన్నికలలో నియోజకవర్గంలోని గ్రామాలలో గ్రామ సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామాలకు గ్రామ అభివృద్ధి కోసం కోటి రూపాయలు అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. గత పాలకులు చేసిన తప్పిదాల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని, మీరు నచ్చే మిర్చి తెచ్చుకున్న ప్రజాపాలనలో ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకుంటూ, ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, ఆర్డీవో అనంతరెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మండలాల తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి లబ్ధిదారులకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని 3508 స్వయం సహాయ సంఘాల సభ్యులకు 4 కోట్ల 43 వేల 782 రూపాయల వడ్డీ రుణాల చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం వ్యవసాయ ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఏదుళ్ళ పాండురంగారెడ్డి, తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో 932 మహిళా సంఘాలకు సుమారు కోటి ఆరు లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు



**రాజేంద్రనగర్, మహా :** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రవేట్ ఫంక్షన్ హాల్ లో స్వయం సహాయక మహిళా సంఘాలకు మంగళవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశారు. మహిళా సంఘాల సంఖ్య, 932 మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు 1,06,29,376/ ఒక కోటి ఆరు లక్షల ఇరవై తొమ్మిది వేల మూడు వందల డెబ్బై ఆరు రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, మహిళలు తమ ఆర్థిక కార్యకలాపాలను మెరుగుపరచుకోవడానికి, కొత్త వ్యాపారాలు ప్రారంభించడానికి కుటుంబ ఆర్థిక స్థితిని బలోపేతం చేయడానికి ఈ వడ్డీ లేని రుణాలు ఎంతగానో తోడ్పడతాయన్నారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, ఈ రుణాలు మహిళలు ఆర్థికంగా స్వతంత్రులుగా ఎదగడానికి ఒక గొప్ప అవకాశం అన్నారు. ప్రభుత్వం మహిళకు పెద్దపీట వేస్తూ వారిని లక్షాధికారులు చేయాలని సంకల్పంతో ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందజేస్తుందన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాలు కొత్త ఆలోచనలతో వ్యాపారాలు కొనసాగించి అభివృద్ధి వైపు ప్రయాణించాలన్నారు. శంషాబాద్ మండల చుట్టుముట్టు వందలాదిగా మహిళలు ఫంక్షన్ హాల్ కి తరలివచ్చారు. కూర్చోవడానికి కుర్చీలు సరిపడలేనంతాగా మహిళలు తండుపతండాలుగా కార్యక్రమానికి వచ్చారు. కూర్చోవడానికి కుర్చీలు సరిపడలేక గంటలు కొద్ది 40 సంవత్సరాలు పైబడిన మహిళలు నిల్చోని కార్యక్రమాన్ని తిలకించారు. నాలుగు సార్లు విజయం సాధించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో మహిళా సంఘాలు ఫోటో కోసం రాగా పోలీసులు అడ్డుకున్నారు.దీంతో మహిళా సంఘాల నాయకులు నిరాశతో వెన్ను తిరిగారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటరెడ్డి, ఎమ్మార్వో రవీందర్ దత్, ఎంపీడీవో మున్ని, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణ, ప్రజాప్రతినిధులు, అధికారులు, అడిషనల్ పీడీ జోజప్ప, ఏటీఎం కొండయ్య, సీసీలు యాదయ్య, భాను కిరణ్, నరేష్, సంగం సభ్యులు సబిత, రమేష్ మహిళా సంఘాల ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట

**ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్**



**జనగామ మహా;** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా స్టేషన్ ఘనపూర్ లోని ఎస్ కన్వేన్షన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని వరంగల్ ఎంపీ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తో కలిసి జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరి చేతుల మీదుగా స్వయం సహాయక సభ్యులకు వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో మహిళల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని, ఇందులో భాగంగా మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలను అందిస్తుందని తెలిపారు. మహిళ లు బాగుంటేనే సమాజం బాగుటుందన్నారు. ప్రభుత్వం...మహిళలకు అండగా ఉంటూ వారు ఆర్థికంగా ఎదిగేందుకు ఎన్నో కార్యక్రమాలనుచే పడుతోందన్నారు. ప్రభుత్వం ప్రతీ అభివృద్ధి కార్యక్రమాలలో ముందుగా మహిళలకే పెద్ద పీఠ వేస్తుందని గుర్తు చేశారు. ఘనపూర్ స్టేషన్ నియోజక వర్గం లోని 7 మండలాల్లో డిసెంబర్ 2023 నుండి జూలై 2025 వరకు నాలుగు విడతల లో 5621 సంఘాలకు 20.45 కోట్లు వడ్డీలేని రుణాలు విడుదల చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా మహిళలకు ఎన్నో ఉపాధి అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తున్నదని వీటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ వెంకన్న, డి ఆర్డీ ఓ వసంత, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# గాయపడిన యువకున్ని ఆసుపత్రికి తరలించిన సీఐ కిషన్



**హన్మకొండ మహా;** హన్మకొండ జిల్లా లోని మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు డివైడర్ కు ఢీకొని శశాంక్ అనే యువకుడు తీవ్రంగా గాయపడినట్లు మడికొండ పోలీసులకు సమాచారం రావడంతో, స్పందించిన మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ తక్షణమే తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని అపస్మారక స్థితిలో తీవ్రంగా గాయపడిన యువకుడిని 108 వాహనం ద్వారా మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి పోలీసులు స్పందించిన తీరును స్థానిక ప్రజలు అభినందించారు.

# 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్



**వరంగల్ మహా;** వరంగల్ జిల్లా పర్వతగిరి, ఐనవోలు మండలాల ప్రజల దీర్ఘకాలిక అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని, ఉప్పరపల్లి క్రాస్ రోడ్ వద్ద 100 పడకల ఆధునిక ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి మంగళవారం సుమారు రూ. 28 కోట్ల నిధులతో నిర్మించనున్న ఆసుపత్రికి మంగళవారం భూమి పూజా కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, టీజీ క్యాబ్ చైర్మన్ లతో కలిసి పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో చిత్తశుద్ధితో వర్ధన్నపేట నియోజక వర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని అన్నారు. విద్య, వైద్య రంగాల పై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, వంద పడకల ఆసుపత్రి ఈ ప్రాంత ప్రజల కల అని, అన్ని మండలాల ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఉప్పరపల్లి వద్ద వంద పడకల ఆసుపత్రి పనులను చేపడుతున్నామని, వీలైనంత త్వరగా ఆసుపత్రి పనులను పూర్తి చేస్తామని వారు తెలిపారు. ఈ ప్రాంతంలోని డయాలసిస్ పేషెంట్లు వైద్యం కోసం ఎంజీఎం వెళ్లాల్సి వస్తుందని, వర్ధన్నపేట నియోజకవర్గానికి డయాలసిస్ సెంటర్ మంజూరు అయిందని, డయాలసిస్ సెంటర్ మంజూరుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే మున్సిఫ్ కోర్టు కూడా ప్రారంభమవు తుందని అన్నారు. . ఇటీవలే వరంగల్ జిల్లా కలెక్టర్ జల సంరక్షణలో అవార్డును అందుకున్నందుకు కలెక్టర్ కు అభినందలు తెలిపారు. మహిళా కలెక్టర్ అయి ఉండి అనునిత్యం ప్రజల్లో ఉంటూ వరంగల్ జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకెళ్లడమే లక్ష్యంగా కలెక్టర్ పనిచేస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కలెక్టర్ ను కొనియాడారు. ఈ ఆసుపత్రి ద్వారా అత్యవసర సేవలు, ప్రసూతి సేవలు, శస్త్రచికిత్సలు, పిల్లల వైద్య సేవలు వంటి సౌకర్యాలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. అంబులెన్స్ సేవలతో పాటు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు త్వరితగతిన చికిత్స అందేలా అన్ని ఏర్పాట్లు చేస్తాము. వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు మండలాలకు ఈ ఆస్పత్రి ఎంతో మేలు చేస్తుందని, ప్రాంతం అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమైనదని ప్రజల విశ్వాసానికి తగిన విధంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను కూడా ముందుకు తీసుకెళ్తామని అన్నారు. అనంతరం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతమని, మామునూరు ఎయిర్పోర్ట్ ఏర్పాటుతో ఈ ప్రాంతంలో మరింత అభివృద్ధి జరగబోతుందని అన్నారు. వంద పడకల ఆసుపత్రి ఏర్పాటుతో ఎంజీఎం ఆస్పత్రిపై భారం తగ్గుతుందని, త్వరలో ఆస్పత్రి నిర్మాణం పూర్తయి ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని, ప్రస్తుతం 300, 400 ఓపి పేషెంట్లు వస్తున్నారని, భవిష్యత్తులో ఓపీ పేషెంట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలిపారు.

# విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ



**ఆమనగల్లు, మహా:** కడ్తాల్ మండల రావిచేడ్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల 200మంది విద్యార్థులకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం క్రీడా దుస్తులను ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్, మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని కోరారు.. విద్యార్థి, విద్యార్థినులకు క్రీడా దుస్తులు అందజేయడమే కాకుండా పాఠశాలకు కావాల్సిన సౌకర్యాల కల్పనలో తమ సహాయ సహకారాలు అందజేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీలు బొప్పిడి గోపాల్, యాదయ్య, వసంత, రంగయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రమేష్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు బాలకృష్ణ, లింగం, బీరప్ప, రవికుమార్, రాజు, కృష్ణయ్య యాదవ్, మల్లేష్ యాదవ్, గోపాల్ రెడ్డి, రవికుమార్, శేఖర్, సాయికుమార్, మొబీన్, తదితరులు పాల్గొన్నారు..

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన..

**మోత్కుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రాంచందర్ (రత్నం)**



**మొయినాబాద్, మహా:** ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు ఆర్థికంగా ఆరోగ్యం పట్ల ఎంతో కృషి జరుగుతుందని గ్రామ మాజీ సర్పంచ్ రాంచందర్ (రత్నం) పేర్కొన్నారు. మంగళవారం మొయినాబాద్ మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో నగరంలోని ఏఐజి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐజి హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరంలో లివర్,రక్త పీడనం,షుగర్,బీపీ,ఇతర జనరల్ చెకప్ లతో పాటు ఫైబ్రో స్కానింగ్ పరీక్షలు ఉచితంగా చేసి రోగులకు కావాల్సిన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాంచందర్ మాట్లాడుతూ.. మోత్కుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరం గ్రామంలోని ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏదైనా సాధించవచ్చునని తెలిపారు. హాస్పిటల్ ద్వారా వైద్యులు పాల్గొని రోగులను అన్ని విధాలుగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడంతో వారిని అభినందించారు.గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి విశేష స్పందన రావడంతో ఆసుపత్రి వారు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. రోగులకు కావాల్సిన మందులు ఇవ్వడం ద్వారా గ్రామస్తులు హాస్పిటల్ వైద్యులను హాస్పిటల్ యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు,నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**



**హన్మకొండ, మహా;** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా దర్గా కాజీపేట జాగీరు ప్రభుత్వ ప్రాథమిక ఇంగ్లీష్ మీడియం పాఠశాలలతో పాటు అయోధ్య పురంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. కాజీపేట జాగీర్ ప్రాథమిక పాఠశాలలో మూడు, నాలుగో తరగతులను కలెక్టర్ సందర్శించారు. నాలుగో తరగతిలో ఉపాధ్యాయురాలు ఆంగ్లంలో పాఠ్యాంశం చెబుతుండగా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో పాఠ్యాంశాన్ని చదివించారు. తెలుగు ఆంగ్ల మాధ్యమ పాఠ్యపుస్తకాల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆంగ్లంలో పఠనం చేసిన విద్యార్థులను, లెక్కలను రాసిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. అయోధ్య పురం లోని పాఠశాలలో తరగతులను కలెక్టర్ పరిశీలించి ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారని, అందరికీ పాఠ్యపుస్తకాలు ఇచ్చారా అని ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు. వంట గదిలోని సరుకులను పరిశీలించి, విద్యార్థులకు వండిన భోజన పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ విద్యార్థులు ఆంగ్లంలో మాట్లాడే విధంగా, రాసే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతి విద్యార్థి పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆంగ్ల భాష లో మెరుగ్గా ఉండేవిధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. చదువుల్లో వెనుకబడిన విద్యార్థులను ముందు కూర్చోబెట్టాలని సూచించారు.



# నాలాల్లో ఎప్పటికప్పుడు సిల్ట్ ను తొలగించాలి

**నగర మేయర్ గుండు సుధారాణి**

**హన్మకొండ మహా;** గ్రేటర్ వరంగల్ నగరంలోని నాలాల్లో పేరుకుపోయిన సిల్ట్ ను ఎప్పటికపుడు తొలగించాలని, నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మంగళవారం హన్మకొండ పరిధి అంబేద్కర్ భవన్, పిస్తా హౌస్ ప్రాంతాలలోని మురుగు కాలువల్లో జే సి బి యంత్రాల ద్వారా కొనసాగుతున్న సిల్ట్ తొలగింపు ప్రక్రియను మేయర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి మాట్లాడుతూ నాల ల్లో పేరుకుపోయిన సిల్ట్ ను తొలగించాలని ఎక్కడ కూడా డ్రైన్ లు చెత్త చెదారంతో నిండి పోకుండా చూడాలని, ప్రధానం గా జంక్షన్ (కూడళ్లలో) ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికపుడు సిల్ట్ తొలగింపు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరాలను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### స్వయం సహాయక సంఘాలకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్



**వరంగల్ మహా;** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీలోని ఎమ్మెల్యే అధికార క్యాంప్ కార్యాలయ ఆవరణలో పర్వతగిరి, వర్ధన్నపేట, ఐనవోలు, హసన్ పర్తి మండలాలకు చెందిన మహిళా సంఘాలకు ఇందిరమ్మ స్వయం సహాయక వడ్డీలేని రుణాల చెక్కులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు లతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. మొదటగా వీరు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న కుటుంబాలకు నేడు రేషన్ బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా నిలబెట్టడం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ఎమ్మెల్యే నాగరాజు స్పష్టం చేశారు. ప్రతి ఏడాది రూ. 25 వేల కోట్లకు తగ్గకుండా మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు అందిస్తూ, వాటికి వడ్డీ భారం లేకుండా ప్రభుత్వం తరఫునే వడ్డీలను చెల్లించడం కొనసాగుతోందని తెలిపారు. తాజాగా రూ.304 కోట్ల వడ్డీలను చెల్లించినట్టు పేర్కొన్నారు. దీంతో ఇప్పటివరకు గ్రామీణ సంఘాలకు రూ. 1,118 కోట్ల వడ్డీ రహిత రుణాలు చేరాయన్నారు. గత ప్రభుత్వం మహిళా సంఘాలకు చెల్లించాల్సిన రూ. 3,500 కోట్ల వడ్డీలను ఎగవేసిందని, స్వయం సహాయక మహిళలు కష్టపడి పొదుపుగా పెట్టుకున్న అభయ హస్తం నిధులను కూడా కాజేసిందని గుర్తు చేశారు. మహిళల కష్టాన్ని దోచుకున్న బీఆర్ఎస్ పెద్దలకు మహిళా సంక్షేమంపై మాట్లాడే నైతిక హక్కు లేదని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం మహిళా సంఘాలకు నిధులను పారదర్శకంగా, సకాలంలో అందిస్తూ వారి ఆర్థికాభివృద్ధిని మరింత పెంచే దిశగా కృత నిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్య రాణి, సీఆర్డీఓ రాంరెడ్డి, సంబంధిత అధికారులు,మహిళ సంఘం సభ్యులు,ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు అందుబాటులో ఉండాలి

### హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హన్మకొండ, మహా ;** ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని, ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పై నిరంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ న్యూ శాయంపేటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపీ నమోదు, ఫార్మసీ, ఆరోగ్య మహిళా రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎంత జనాభా ఉంటుంది, టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ఎలా నిర్వహిస్తున్నారు, స్క్రీనింగ్ ఎంత మందికి చేశారు, ఇంకా ఎంత మందికి చేయించాల్సి ఉంది, ఎక్స్ రే పరీక్షలు, శాంపిల్స్ ఎంత మందికి చేయించారు. టెస్ట్ లు చేస్తున్నారా అని కలెక్టర్ అడుగగా వైద్యులు, సిబ్బంది వాటి వివరాలను తెలియజేశారు. ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్, స్టోర్ రూమ్, థియేటర్, ఫిమేల్ వార్డు, ఫార్మసీ గదులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం లో భవనం పునరుద్ధరణ పనులను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా క్లినిక్ ఎలా నిర్వహిస్తున్నారనే వివరాలు వైద్య సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా వైద్య సేవల నిమిత్తం అక్కడికి వచ్చిన మహిళలతో కలెక్టర్ నేరుగా మాట్లాడారు. ఆరోగ్య కేంద్రంలో వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, న్యూ శాయంపేట పట్టణ ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక, కాజీపేట తహసిల్దార్ భావ్ సింగ్, ఇతర వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## లాండ్రో మార్ట్ ను వినియోగంలోకి తీసుకురావాలి

### నగర మేయర్ గుండు సుధారాణి



**వరంగల్ మహా;** గత అసెంబ్లీ ఎన్నికల ముందు లాండ్రో మార్ట్ ను అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభోత్సవం చేసిన సంగతి అందరికీ తెలిసిందే. కాగా ప్రారంభించి రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ లాండ్రో మార్ట్ ఇంకా నిరుపయోగంగానే పడి ఉన్నాయి. దీని నిర్వహణ ఏజెన్సీకి ఇస్తారా లేక మహిళా సమాఖ్య సంఘాలకు ఇస్తారా అనేది గత రెండు సంవత్సరాలుగా బల్దియా పెద్దలు తేల్చని విషయంగా మిగిలిపోయింది. అప్పట్లో కొన్ని పత్రికల్లో ఈ అంశం పై రాసిన బల్దియా పెద్దల తో పాటు అధికారులు పెద్దగా పట్టించుకోలేదు. ఎందుకంటే అది ప్రజాధనం కాబట్టి. మరల ఇప్పుడు నగర మేయర్ గుండు సుధారాణి లాండ్రో మార్ట్ ను వినియోగం లోకి తీసుకురావాలని అభిప్రాయ పడుతున్నారు. మంగళవారం వరంగల్ పరిధి పోతన నగర్ లో గల లాండ్రో మార్ట్ ను మేయర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి సమర్థవంతం చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ పోతన నగర్ లో గల లాండ్రో మార్ట్ ను పరిశీలించి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు లాండ్రో మార్ట్ లో గల యంత్రాలకు ఏమైనా నష్టం వాటిల్లిందా? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్, నిర్వహణ కోసం టెండర్ పిలిచి సాధ్యమైనంత తొందరగా మార్ట్ ను వినియోగం లోకి తేవాలని మేయర్ అధికారులకు సూచించారు. ఇప్పటికైనా యంత్రాలు పని చేస్తాయా లేదా అసలు లాండ్రో మార్ట్ ను వినియోగంలోకి తెచ్చేందుకు కృషి చేస్తారా లేదా అని ఎప్పటిలాగే వేచి చూడాల్సిందే. ఈ కార్యక్రమంలో ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, ఈఈ మహేందర్, సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను, ఏఈ సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థిక వృద్ధి చెందాలి

### మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు




**జైపూర్ /మంచిర్యాల, మహా :** వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికవృద్ధి చెందాలని మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావుఅన్నారు. మంగళవారం జైపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం రైతు వేదికలో అందజేశారు. ఈ కార్యక్రమానికి చెన్నూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల ఆర్డీవో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి, అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. వ్యాపార రంగాలలో రాణించే విధంగా ప్రోత్సహించడంలో తెలంగాణ ప్రభుత్వం ముందు వరుసలో ఉందని వివరించారు. ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి ప్రోత్సహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వనజా రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, మహిళ సంఘం ప్రతినిధి మాలతి, మహిళా సమాఖ్య సభ్యులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ చీఫ్ కు, మంత్రికి ధన్యవాదాలు తెలిపిన డిసిసి అధ్యక్షులు





**వరంగల్, మహా;** ఇటీవల ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల జాబితాలో వరంగల్ జిల్లా నుండి మహమ్మద్ అయూబ్ పేరు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రథసారథి, పిసిసి అధ్యక్షులు బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్ తో పాటు మంత్రి కొండా సురేఖ లను వారి కార్యాలయాల్లో వారిని మర్యాదపూర్వకంగా కలుసుకొని వారికి పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అయూబ్ మాట్లాడుతూ ఏదైతే నాపై నమ్మకంతో విశ్వాసం ఉంచి జిల్లా పదవిని కట్ట బెట్టినారో వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నగర మేయర్ తో పాటు జిల్లా నాయకులను కలుపుకుంటూ పార్టీ కోసం కలిసి కట్టుగా పని చేస్తానని అయూబ్ ఓ ప్రకటనలో తెలిపారు.

## ఇందిరమ్మ చీరలు పంచిన ఎమ్మెల్యే



**నిర్మల్ మహా:** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలకేంద్రం లోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం లో ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఇందిరా మహిళ శక్తి చీరలను పంపిణీ చేశారు. అనంతరం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వట్టోలి గ్రామంలో 20 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణనికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే 10 లక్షల నిధులతో మహిళా సమైక్య సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను పరిశీలించి, మౌలిక సదుపాయాల గురించి విద్యార్థులను అడిగి తెలుసున్నారు. వాస్తాపూర్ గ్రామంలో 12 లక్షల నిధులతో అంగన్వాడి భవన నిర్మాణనికి శంకుస్థాపన చేశారు. మహిళలు ఆర్థికంగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## నేత్రం నాయనం ప్రధానం

### మారుమూల ప్రజల కోసం పోలీసులు మీకోసం



**చెన్నూర్ / మంచిర్యాల, మహా :** నేత్రం నయనం ప్రధానం అని మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ అన్నారు. మంగళవారం "పోలీసులు మీకోసం" కార్యక్రమంలో భాగంగా చెన్నూర్ రూరల్ లోని నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు జైపూర్ ఏసీపీ ఆరె వెంకటేశ్వర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంతాలలో చాలామంది నిరుపేదలు కంటి చూపు మందగించి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అందులో భాగంగా మంచిర్యాల పవన్ ఆప్టికల్స్, కంటి ఆసుపత్రి వైద్యుల పర్యవేక్షణలో దాదాపు 150 మంది వృద్ధులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు. ఇందులో 64 మందికి కంటి శస్త్ర చికత్స చేయనున్నట్లు స్పష్టం చేశారు. తద్వారా పేద ప్రజలకు పోలీసులు అండగా ఉన్నారనే భరోసా కల్పించినట్లు తెలిపారు. గతంలో నీల్వాయి కోటపల్లి పరిధిలో దాదాపు 150 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్స చేయించామని అన్నారు. ఒకప్పుడు ఈ ప్రాంతం మావోయిస్టు ప్రభావిత ప్రాంతంగా వుండేదని, ఇప్పుడు ప్రజలు ప్రశాంతమైన జీవనం కొనసాగిస్తున్నారని అందుకు ప్రజలతో పోలీసుల సత్సంభందాలె అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. అనంతరం 150 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ రూరల్ సీఐ బన్సీలాల్, నీల్వాయి, కోటపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## మహిళ అక్రమ రవాణా కేసులో శిక్ష

**కొమురం భీం ఆసిఫాబాద్ మహా:** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని ప్రాంతంలో మహిళ అక్రమ రవాణా కేసులో నిందితులకు ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు కఠిన శిక్షలు విధించింది.ప్రధాన నిందితుడు లాలాగిరి గోస్వామికి 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటు 10 వేల రూపాయల జరిమానా, మరో ముగ్గురు నిందితులు గౌరు బాయి, వెంకటి, కానిస్టేబుల్ హరి దాస్‌లకు ఐదు సంవత్సరాల జైలు శిక్ష , ఐదు వేల రూపాయల జరిమానాలు విధిస్తూ ఆదిలాబాద్ ఎస్సీ, ఎస్టీ కోర్టు ప్రధాన న్యాయమూర్తి కుమార్ వివేక్ తీర్పు ఇచ్చారు.తిర్యాని పోలీస్ స్టేషన్ పరిధిలో 2025 జూలై 1న ఒక మహిళకు పని ఇస్తామని మాయమాటలు చెప్పి మధ్యప్రదేశ్‌కు తీసుకెళ్లి లాలాగిరి గోస్వామి వద్దకు 1.30 లక్షలకు అమ్మినట్లు పోలీసులు తెలిపారు. అక్కడ బాధితురాలిపై పలుమార్లు లైంగిక దాడి చేసిన తర్వాత, ఆమె 2025 జూలై 25న తప్పించుకుని స్వగ్రామానికి చేరుకుంది.ఈ కేసును తిర్యాని ఎస్ఐ ఏ.అశోక్ నమోదు చేసి, విచారణను డీఎస్పీ ఏ.సత్యనారాయణ పర్యవేక్షణలో జరిపారు.ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.రమణారెడ్డి సాక్ష్యాలను సమర్పించగా, నేరం రుజువవడంతో కోర్టు కఠిన తీర్పు వెలువరించింది.బాధితురాలికి న్యాయం జరిగేలా కృషి చేసిన అధికారులు, కోర్టు లైజనింగ్ టీంను జిల్లా ఎస్పీ నితిక పంత్ అభినందించారు.

## ఐసిడిఎస్ బలోపేతం కావాలి

### కేంద్రంపై జాతీయ ప్రధాన కార్యదర్శి ఏ.ఆర్ .సింధు ధ్వజం




**ఆదిలాబాద్ మహా :** దేశంలో ఐసిడిఎస్ వ్యవస్థ ఏర్పడి 50 ఏళ్లు పూర్తి కావస్తున్నా అనుకున్నంత బలోపేతంగా కేంద్రం ప్రభుత్వం బడ్జెట్ కేటాయించకుండా పూర్తిగా నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిం స్తుందని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏ.ఆర్ .సింధు విమర్శించారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌజ్ ఆవరణలో నిర్వహించిన తెలంగాణ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఐదవ రాష్ట్ర మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. 50 ఏళ్ల ఐసీడీఎస్ ను విస్తృతంగా సెలబ్రేట్ చేయకుండా బడ్జెట్లో కనీస హద్దులు కేటాయించకుండా, కార్మికుల కనీస వేతనం అమలు చేయకుండా ఈ పదేళ్ల కాలంలో కేంద్రం కార్మికులకు ఐసీడీఎస్ కు తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు. గర్భిణీలు బాలింతలు, చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందించడంలో అంగన్వాడీలు సేవలు అందిస్తున్నారని అన్నారు.ఐసీడీఎస్ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికీ అంగన్వాడీల సేవలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదన్నారు. అంగన్వాడీలకు కనీస వేతనం, ఉద్యోగం, సామాజిక భద్రత కల్పించడంలేదని మండిపడ్డారు. అనంతరం సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం. సాయి బాబు మాట్లాడుతూ...కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చిందనీ, వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో 50 కోట్ల కార్మికుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఈ కోడ్స్ ఉన్నాయని విమర్శించారు. మోదీ ప్రభుత్వం చట్ట విరుద్ధంగా, అప్రజాస్వామికంగా కార్మిక వర్గంపోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి వాటి స్థానం లో కార్పొరేట్లకు ఊడిగం చేసే విధంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంట్లో




మంద బలం చూసుకుని తమ ఇష్టం వచ్చినట్టు చట్టాలను తీసుకొచ్చి కార్మికుల హక్కులను హరించాలని చూస్తే కార్మిక వర్గం ఊరుకోబోదని హెచ్చరించారు. ఈ చట్టాలను వ్యతిరేకిస్తూ దేశంలోని అన్ని కార్మిక సం ఘాలు పోరాటాలు చేస్తున్నా.. మోదీ ప్రభుత్వం కార్మికుల వాణిని ఖాతరు చేయకుండా మొండిగా వ్యవహరిస్తున్నదని దుయ్యబట్టారు. నవంబర్ 13న అన్ని కార్మిక సంఘాలు కార్మిక శాఖ మంత్రిని కలిసి ముక్త కంఠంతో నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించాలని రాత పూర్వకంగా కోరాయని ,మంత్రి నిర్మలా సీతారామన్ దగ్గర కూడా ఇదే విషయాన్ని చెప్పామని తెలిపారు. అయినా ప్రభుత్వం మొండి గా వ్యవహరిస్తున్నదని విమర్శించారు.తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవికుమార్ మాట్లాడుతూ.. దేశంలో కార్మికుల ఆదివాసీల ఐక్యత తో అనేక పోరాటాలు చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఏజెన్సీ లో అంగన్వాడీ సెంటర్ లను పెంచి ఆదివాసీ ప్రాంతాల్లో రక్త హీనత, పోషకాహార లోపం తగ్గించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కే. సునీత, పి. జయలక్ష్మి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, శ్రామిక మహిళ రాష్ట్ర కన్వీనర్ ఎస్వీ రమ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పద్మశ్రీ ,సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్, రాష్ట్ర కోశాధికారి మంగ ,టీఏజీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్, పీఎన్ఎమ్ రాష్ట్ర అధ్యక్షులు వేముల ఆనంద్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లంకా రాఘవులు, బొజ్జ ఆశన్న, అన్నమొల్ల కిరణ్, మల్లేష్ ,బండి దత్తాత్రి లంకా జమున,అరిఫా ,ముంజం శ్రీనివాస్ ,కుశన్న రాజన్న,బొమ్మెనా సురేష్ ,దుంపల రంజిత్ ,ఎం గంగన్న,లింగాల చిన్నన్న, పి జితేందర్, పి దేవిదాస్ నవీన్ కుమార్, ఆర్ సురేందర్, ఎం సుజాత, నైతం శోభ, అగ్గిమల్ల స్వామి, ఆత్రం తనుష్, ఉయిక విష్ణు, మడవి నాగోరావ్,ఆత్రం కిష్టన్న, కోవే శకుంతల, ఆర్ మంజుల, ప్రభావతి పెద్ద సంఖ్యలో అంగన్వాడీ టీచర్స్, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వర్లను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### బీర్ల అయిలయ్య ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే



**ఆలేరు, మహా:** ఈ రోజు పండుగ వాతావరణమని మహిళల ఆత్మగౌరవం పెంచి వారు ఆర్థికంగా ఎదగడమేతో పాటు కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,రాష్ట్ర మహిళ కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణిలు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులోని వైఎస్ఆర్ గార్డెన్ లో మంగళవారం స్వయం సహాయక సంఘాల మహిళలకు 7,49,22,858 రూపాయల వడ్డీలేని రుణాల చెక్కును మహిళా సంఘాలకు ఎమ్మెల్యే , మహిళ కార్పొరేషన్ చైర్మన్ లు అందజేశారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళ సంక్షేమానికి ప్రజా పాలనలో పెద్దపీఠ వేస్తున్నామని తెలిపారు ప్రజా పాలనలో గృహ జ్యోతి, గృహ లక్ష్మి, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రేషన్ షాపులలో సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ,నాణ్యమైన ఇందిరమ్మ చీరలు అందిస్తున్నామని మూడవ విడత ఏడున్నర కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు... అంతేకాకుండా RTC బస్సులకు, పెట్రోల్ బంక్ లకు మహిళలనే ఓనర్లను చేశామని మహిళలను ఇంకా ఆర్థికంగా అభివృద్ధి చేసే దిశగా సోలార్ విద్యుత్ ప్రాంట్లు కూడ వారకే ఇవ్వనునట్లు ఆయన తెలిపారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి,అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, గ్రామీణా అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి నాగిరెడ్డి,మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ,మహిళ సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు రేణుకతో పాటు మాజీ ఎంపిపి గందమల్ల అశోక్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర రాజు,పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాజ్, ఎనిమిది మండలాల మహిళ సమాఖ్యల అధ్యక్షులు, ఎంపిడిఓ రామ అంజనేయులు,మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ తదితరులుపాల్గొన్నారు...



## బీసీ రిజర్వేషన్ ల కోసం పోరాటం

### అమలు జరిగాకే ఎన్నికలు బీసీ జేఏసీ డిమాండ్

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ మహా :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో బీసీ జేఏసీ నేతలు రిజర్వేషన్లలో జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మలను దగ్ధం చేయడానికి ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకున్నారు. దీంతో బీసీ సంఘ నాయకులు, పోలీసుల మధ్య స్వల్ప ఉద్రిక్తత నెలకొంది.బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ రూపునార్ రమేష్ మాట్లాడుతూ, బీసీల హక్కుల కోసం జరుగుతున్న ఉద్యమాన్ని పోలీసులు ఆపలేరన్నారు.జిల్లాలోని 335 సర్పంచ్ స్థానాల్లో కేవలం 20 చోట్ల మాత్రమే బీసీలకు రిజర్వేషన్ ఇవ్వడం తీవ్ర అన్యాయం అని ఆయన విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మౌఖిక ఒప్పందాల వల్ల బీసీ రిజర్వేషన్లు నిర్లక్ష్యం చేయబడుతున్నాయని అన్నారు.బీసీలకు రాజ్యాంగ పరంగా 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేసారు.బీజెపి ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడంలో విఫలమవుతున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ ఆవిడపు ప్రణయ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు లోబడే లాహుకుమార్, బీసీ రైతు సంఘం అధ్యక్షుడు వైరాగడే మారుతీ పటేల్, అలాగే నాందేవ్, తరుణ్ పాల్గొన్నారు.

## మహిళ సంఘాలకు వడ్డీలేని రుణాల చెక్కును పంపిణీ

### భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భువనగిరి, మహా:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళల ఆర్థిక అభివృద్ధి ,సంక్షేమం కోసం స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశారు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంగళవారం రోజు సోమ రాధా ఫంక్షన్ హాల్ రాయిగిరి లో స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. మహిళా సభ్యులను ఉద్దేశించి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గంలో అక్టోబర్ 2024 నుండి మార్చి, 2025 వరకు 3772 స్వయం సహాయక సంఘాలకు మహిళలకు 566.86 కోట్ల రూపాయలు జమచేయడం జరిగిందన్నారు.. ఇందిరమ్మ చీరలను స్వయం సహాయక సంఘాల మహిళలకే కాకుండా, అర్హులైన మహిళలందరికీ ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందన్నారు. మహిళలకు పావలా వడ్డీకే రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందు ఉంటున్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ వడ్డీకి లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు ఒక పండగ వాతావరణం లో జరుపుకుంటున్నామన్నారు. ప్రతి మహిళ ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఉండాలని ఉద్దేశంతో వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. మహిళలకు గృహజ్యోతి,, ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇండ్లు, 500 కే గ్యాస్ సిలిండర్,, ఆరోగ్యశ్రీ కింద పది లక్షలు ఇవ్వడం జరిగిందన్నారు.

## స్థానిక ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ మహా;** గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదపేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల నుండి మంగళవారం అదనపు కలెక్టర్, డిపిఓ, డీ.ఎల్.పీ.ఓలు, ఎం.పీ.డీ.ఓలు, ఎం.పీ.ఓలతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనల పై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తుచా తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని, పరస్పరం సమన్వయంతో పని చేస్తూ ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన వెంటనే రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, పోస్టర్లను, ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల గోడలపై రాతలు ఉంటే తొలగించాలని ఆదేశించారు. ఏ దశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. నిఘా బృందాలను నియమించి, పకడ్బందీగా కోడ్ అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే చర్యలను ఎక్కడికక్కడ నిరోధించాలని, మద్యం, డబ్బు పంపకాలు, ఇతర ప్రలోభాలకు గురి చేసే వస్తువుల పంపిణీపై నిఘా ఉంచాలన్నారు. ఓటరు జాబితాను మరోమారు నిశితంగా పరిశీలించాలని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లు గమనిస్తే తమ దృష్టికి తేవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమిస్తూ, ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కల్పించేలా శిక్షణ తరగతులను ఇప్పటికే నిర్వహించడం జరిగిందన్నారు. బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రిని జాగ్రత్తగా సరి చూసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ఎక్కడైనా సదుపాయాలు లేకపోతే యుద్ధప్రాతిపదికన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు, టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్, లైటింగ్ వంటి వసతులు ఉండేలా చూసుకోవాలని అన్నారు. సర్పంచ్, వార్డు స్థానాల రిజర్వేషన్ల జాబితాను మరోమారు పరిశీలించుకోవాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ తదితర అన్ని ప్రక్రియలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణతో ముడిపడిన అంశాలపై, నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను గడువు లోపు పరిష్కరించాలని అన్నారు.

# కొత్త మార్క్ తప్పదా?

బంగారం రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. డిసెంబరులో యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు తగ్గింపు అంచనాల బలంతో మంగళవారం (నవంబర్ 25) పసిడి ధరలు గ్లోబల్ మార్కెట్లలో ఔన్స్‌కు 4,175 డాలర్ల (సుమారు రూ.3.72 లక్షలు) దాకా చేరాయి. పుత్తడి గత కొన్ని నెలలుగా శక్తివంతమైన ర్యాలీని కొనసాగిస్తోంది. ఈ ధోరణి వచ్చే ఏడాదిలోనూ కొనసాగొచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బ్యాంక్ ఆఫ్ అమెరికా (BofA) తాజా అంచనాల ప్రకారం.. 2026లో బంగారం సగటు ధర ఔన్స్‌కు 4,538 డాలర్ల వద్ద ఉండొచ్చు. ముఖ్యమైన స్థూల ఆర్థిక టెయిల్‌విండ్స్, అలాగే పెరుగుతున్న సురక్షితఆశ్రయ డిమాండ్ ఈ ధరను మరింతగా 5,000 డాలర్ల వరకు తీసుకెళ్లే అవకాశాన్ని సూచిస్తున్నాయి.

**ప్రస్తుత ధోరణులు**

అంతర్జాతీయంగా, గత సెషన్‌లో దాదాపు 2% పెరుగుదల తరువాత బంగారం సోమవారం కూడా బలంగా ట్రేడ్ అయింది. బలహీనమైన దిగుబడులు, స్థూల అనిశ్చితి, సురక్షిత పెట్టుబడులపై పెరిగిన ఆసక్తి.. ఇవన్నీ స్పాట్ ధరలను చరిత్రాత్మక గరిష్ట స్థాయికి సమీపంలో నిలిపాయి. ఎంసీఎక్స్(MCX)లో బంగారం ధరలు ప్రారంభ ట్రేడింగ్‌లో 1% కంటే ఎక్కువ ఎగిశాయి. బంగారం ప్రస్తుతం "ఓవర్ బైట్" గా ఉన్నప్పటికీ, అదే సమయంలో "అండర్ ఇన్వెస్ట్" గా కూడా ఉందని బ్యాంక్ ఆఫ్ అమెరికా భావిస్తోంది. అంటే ధరలు చరిత్రాత్మకంగా బలంగా పెరిగినా, పెద్ద సంస్థాగత పెట్టుబడులు ఇంకా పూర్తి స్థాయిలో ప్రవేశించలేదని సూచిస్తుంది. దీంతో భవిష్యత్తులో మరింత పెరుగుదలకు అవకాశం ఉన్నదని సూచిస్తుంది. అయితే ఫెడ్ తిరిగి తీవ్రమైన ద్రవ్యోల్బణ నియంత్రణపై దృష్టి పెట్టి వడ్డీ రేట్లను పెంచితే, బంగారం పెట్టుబడిదారులకు ఆకర్షణీయంగా ఉండకపోవచ్చు.

**2026లో బంగారం ధర పెరుగుదలకు చోదకాలు**

పెరుగుతున్న ప్రభుత్వ రుణాలు
నిరంతర ద్రవ్యోల్బణ ఒత్తిడి
తక్కువ వడ్డీ రేట్ల వాతావరణం
అసాధారణమైన యూఎస్ ఆర్థిక విధానాల ప్రభావం



**దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు**

ప్రస్తుతం (నవంబర్ 25) హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, ప్రొద్దుటూరు, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో తులం బంగారం ధరలు రూ. 1,16,450 (22 క్యారెట్స్), రూ. 1,27,040 (24 క్యారెట్స్) వద్ద ఉన్నాయి. చెన్నైలో బంగారం 10 గ్రాముల ధరలు రూ. 1,17,200 (22 క్యారెట్స్), రూ. 1,27,860 (24 క్యారెట్స్)గా కొనసాగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం రూ. 1,16,600 (22 క్యారెట్స్), రూ. 1,27,190 (24 క్యారెట్స్) వద్ద ఉన్నాయి.




# మార్కెట్‌లోకి టాటా సియెర్రా

ఆటోమొబైల్ ఔత్సాహికులు ఎంతో గానో ఎదురుచూస్తున్న కొత్త తరం టాటా సియెర్రా మార్కెట్‌లోకి వచ్చేసింది. రూ. 11.49 లక్షలు (పరిచయ ఎక్స్‌షోరూమ్) ప్రారంభ ధర వద్ద భారతదేశంలో సియెర్రా ఎస్‌యూవీని టాటా విడుదల చేసింది. టాటా సియెర్రా ప్రధానంగా నాలుగు వేరియంట్లు, మూడు పవర్ ట్రెయిన్ ఆప్షన్లు, ఆరు కలర్ స్కీంలలో లభిస్తుంది. వాహన కొనుగోలు కోసం డిసెంబర్ 16 నుంచి బుకింగ్స్ ప్రారంభమవుతాయి. కొత్త ఏడాది జనవరి 15 నుంచి వాహనాలను టాటా సంస్థ డెలివరీ చేయనుంది.

## స్పెసిఫికేషన్లు, ఫీచర్లు

ఈ కొత్త తరం టాటా సియెర్రాలో సరికొత్త 1.5 లీటర్ జీడీఐ టర్బో పెట్రోల్ ఇంజిన్ ఇచ్చారు. ఇది 158 బీహెచ్‌పీ శక్తి, 255 ఎన్‌ఎమ్ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఈ ఇంజన్ ఆరుస్పీడ్ ఏటీ గేర్‌బాక్స్‌తో మాత్రమే వస్తుంది. ఇక సియెర్రా 1.5 లీటర్ ఎన్‌ఏ పెట్రోల్ ఇంజిన్ 105 బీహెచ్‌పీ శక్తి, 145 ఎన్‌ఎమ్ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. దీన్ని ఆరుస్పీడ్ ఎంటీ లేదా ఏడుస్పీడ్ డీటీసీతో పొందే అవకాశం ఉంది. అలాగే డీజిల్ 1.5లీటర్ ఫోర్‌పాట్ ఇంజన్ 116 బీహెచ్‌పీ శక్తి, 260 ఎన్‌ఎమ్ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఇది ఆరుస్పీడ్ ఎంటీ లేదా ఏడుస్పీడ్ డీసీటీతో లభిస్తుంది. టాటా సియెర్రా ఏడబ్ల్యూడీతో వస్తోంది. అంటే ఇంజిన్ శక్తి నాలుగే చక్రాలకు ప్రసరిస్తుంది. తద్వారా అన్ని రకాల ఉపరితలాలపై వాహన వేగం, స్థిరత్వం, నియంత్రణ మెరుగ్గా ఉంటాయి. ఇలాంటి సాంకేతికతను పొందిన మొదటి టాటా మోడల్ ఇదే అవుతుంది. సియెర్రా క్యాబిన్ కర్వ్వ్ మాదిరిగానే ఉంటున్నప్పటికీ టాటా డిజైన్ లాంగ్వేజ్‌కు ట్రిపుల్‌స్క్రీన్ లేఅవుట్, సౌండ్ బార్‌తో 12స్పీకర్ జేబీఎల్ సౌండ్ సిస్టమ్, హెచ్‌యూడీ, సెంటర్ కన్సోల్ వంటి వాటిలో కొత్తదనాన్ని జోడిస్తుంది. డ్యూయల్‌జోన్ క్లైమేట్ కంట్రోల్, కనెక్టెడ్ కార్ టెక్నాలజీ, లెవల్ 2 ADAS, 360డిగ్రీల కెమెరా, పవర్డ్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు ఉన్నాయి. ఐకానిక్ ఆల్పైన్ పైకప్పును ఆధునిక కాలానికి అనుగుణంగా మార్పు చేశారు. సన్ రూఫ్ కాస్త విశాలంగా ఇచ్చారు. వాహనం అన్ని వెర్షన్లలో ఆరు ఎయిర్ బ్యాగులు, ఏబీఎస్ విత్ ఈబీడీ, స్టెబిలిటీ ప్రోగ్రామ్, ఐసోఫిక్స్ చైల్డ్ సీట్ మౌంటింగ్ పాయింట్లు ఉన్నాయి. ఇది 4.6 మీటర్ల వీల్ బేస్‌తో 2.7 మీటర్ల వీల్ బేస్ ను కలిగి ఉంటుంది. టాటా సియెర్రా ఆరు ఎక్స్‌టీరియర్, మూడు ఇంటీరియర్ కలర్ స్కీమ్‌లలో వస్తోంది. టాటా సియెర్రా డిజైన్‌కు సంబంధించిన ముఖ్యాంశాలలో బాక్సీ సిల్హౌట్, ఆల్పైన్ గ్లాస్ రూఫ్, 19 అంగుళాల అల్లాయ్ వీల్స్, ఫుల్‌ఎల్ఈడి లైట్ ప్యాకేజీ, రియర్ స్పాయిలర్, సిగ్నేచర్ టాటా గ్రిల్ కొత్త వెర్షన్ ఉన్నాయి.

# నష్టాల్లో స్టాక్ మార్కెట్లు.. టాప్ లూజర్..



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిశాయి. నవంబర్ సిరీస్‌కు సంబంధించి నిఫ్టీ ఎఫ్ అండ్ ఓ కాంట్రాక్టుల నెలవారీ గడువు ముగింపు ఒత్తిడితో భారత బెంచ్ మార్క్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీ 50 క్షీణించాయి. సెషన్ ముగింపు సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 313.7 పాయింట్లు లేదా 0.37 శాతం నష్టపోయి 84,587.01 వద్ద స్థిరపడగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 74.7 పాయింట్లు లేదా 0.29 శాతం తగ్గి 25,884.8 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ లో ట్రెంట్, టాటా మోటార్స్ పీవీ, హెచ్ సీఎల్ టెక్, ఇన్ఫోసిస్, పవర్ గ్రిడ్ టాప్ లూజర్స్‌గా మిగిలిపోగా బీఈఎల్, ఎస్‌బీఐ, టాటా స్టీల్, ఎటర్నల్ టాప్ గెయినర్స్ లో చోటు దక్కించుకున్నాయి. రంగాలవారీగా నిఫ్టీ రియాల్టీ, నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంకులు వరుసగా 1.62 శాతం, 1.44 శాతం పెరిగాయి. నిఫ్టీ ఐటీ 0.57 శాతం, నిఫ్టీ మీడియా 0.8 శాతం క్షీణించాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ 100, నిఫ్టీ స్మాల్ క్యాప్ 100 సూచీలు వరుసగా 0.36 శాతం, 0.19 శాతం లాభపడ్డాయి.

# ఎస్‌బీఐ వెంచర్స్ టార్గెట్ రూ. 2,000 కోట్లు

బ్యాంకింగ్ రంగ పీఎస్‌యూ దిగ్గజం స్టేట్ బ్యాంక్(ఎస్‌బీఐ)కు చెందిన ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజర్ ఎస్‌బీఐ వెంచర్స్ మూడో పర్యావరణహిత ఫండ్‌ను ప్రవేశపెట్టే యోచనలో ఉంది. తద్వారా రూ. 2,000 కోట్లు సమీకరించాలని భావిస్తోంది. ఈ నిధులను సంబంధిత స్టార్టప్‌లలో ఇన్వెస్ట్ చేసే ప్రణాళికల్లో ఉంది. దీంతో పర్యావరణ పరిరక్షిత వృద్ధికి మద్దతివ్వనున్నట్లు ఎస్‌బీఐ వెంచర్స్ ఎండీ, సీఈవో ప్రేమ్ ప్రభాకర్ పేర్కొన్నారు. ఐవీసీఏ గ్రీన్ రిటర్న్స్ రెండో సదస్సు సందర్భంగా ఇది కొత్త ఫైనాన్షియల్ అవకాశమని తెలియజేశారు. దీనిలో దేశ, విదేశీ ఇన్వెస్టర్లను భాగస్వాములను చేయనున్నట్లు వెల్లడించారు. ఇందుకు అనుగుణంగా పెట్టుబడులను ఆకట్టుకునేందుకు వచ్చే ఏడాది మొదట్లో రోడ్‌షోలకు తెరతీయనున్నట్లు తెలియజేశారు.




**మార్చికల్లా**

కొత్త కేలండర్ ఏడాది(2026) తొలి త్రైమాసికం(జనవరి-మార్చి)లో క్లయిమేట్ ఫండ్‌ను ఆవిష్కరించడం ద్వారా రూ. 2,000 కోట్ల సమీకరణ లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రభాకర్ వెల్లడించారు. నిధులను ప్రధానంగా తొలి దశ, వృద్ధిస్థాయిలో ఉన్న క్లయిమేట్ ఫోకస్‌డ్ స్టార్టప్‌లలో పెట్టుబడులకు వినియోగించనున్నట్లు వివరించారు. వాతావరణ మార్పులకు అనుగుణమైన సాంకేతికతలు, ఏఐ ఆధారిత క్లయిమేట్ ఆవిష్కరణలకు తెరతీసే స్టార్టప్‌లకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలియజేశారు.



# దేశం-విదేశం

NATIONAL-INTERNATIONAL






# సిద్ధరామయ్యను తప్పించాల్సి వస్తే..

పవర్ షేరింగ్ ఫార్ములాపై రకరకాల ఊహాగానాలు.. రోజుకో కొత్త ప్రచారం నడుమ కర్ణాటక రాజకీయం వేడెక్కుతోంది. అయితే.. గ్రూప్ పాలిటిక్స్ తారాస్థాయికి చేరుకుంటున్న వేళ కాంగ్రెస్ అధిష్టానం అప్రమత్తమైంది. నాయకత్వ మార్పు జరిగితే పార్టీకి నష్టమా? లాభమా? అని తీవ్రంగానే పరిశీలిస్తున్నట్లు తాజా సమాచారం. ఈ క్రమంలో మూడో అభ్యర్థి అంశంపైనా ఓ స్పష్టత వచ్చింది. కర్ణాటక సీఎంను ఎట్టి పరిస్థితుల్లో మార్చే ఉద్దేశంతో కాంగ్రెస్ అధిష్టానం లేదు. అయితే.. కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఒత్తిడి మేరకు లాభనష్టాలను బేరీజు వేసుకుంటోంది. అంతిమ నిర్ణయం అగ్రనేతల చేతుల్లోనే ఉండడంతో అది అంత ఈజీ కాదని ఇప్పటికే ఏఐసీసీ వర్గాలు ఓ స్పష్టత వచ్చేశాయి. అయితే ఒకవేళ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను గనుక తప్పిస్తే ఆ అవకాశం డీకే శివకుమార్‌నే వరించనుందట!. ఈ పంచాయితీలోకి మరో సామాజిక వర్గం, మూడో అభ్యర్థికి అవకాశం ఎట్టి పరిస్థితుల్లో ఉండబోదని పార్టీ వర్గాల లీకులతో ఇండియా టుడే ఓ కథనం ప్రచురించింది.

మూడో అభ్యర్థి అవకాశాలు ఇప్పటికిప్పుడు అస్సలు కనిపించడం లేదని.. ప్రస్తుతానికైతే ఈ ఇద్దరు నేతల మధ్యే పోటీ నెలకొందని కర్ణాటక కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. సిద్ధరామయ్యకు మాస్ లీడర్‌గా అన్ని వర్గాల నుంచి ఆదరణ ఉందని ఆయన వర్గీయులు వాదిస్తున్నాయి. అదే సమయంలో.. డీకే శివకుమార్ బలాలను కూడా ఆయన మద్దతుదారులు ఢిల్లీ పెద్దలకు నివేదించారు. ఎలక్షన్ మేనేజ్‌మెంట్ స్కిల్స్ ఉన్న డీకేశి నేతృత్వంలో వచ్చే ఎన్నికలకు వెళ్లడం పార్టీకి కలిసొస్తుందని వాళ్లు చెప్పినట్లు తెలుస్తోంది. దీంతో ఇద్దరి సామర్థ్యాలను అధిష్టానం సీరియస్‌గానే పరిశీలించాలనే భావిస్తోంది.

తాజాగా శివకుమార్ వర్గంలో ఎమ్మెల్యేల సంఖ్య కాస్త పెరిగింది. వాళ్లలో కొందరు ఇవాళ ఢిల్లీకి వెళ్లి అధిష్టానానికి తమ డిమాండ్ వినిపించారు. ఈ పరిణామంతో సిద్ధూ వర్గం అప్రమత్తమైంది. అయితే.. ఇది ఇక్కడ(కర్ణాటక) చర్చించే విషయం కాదని.. దానికంటూ ఓ సమయం, సందర్భం ఉంటుందని.. పబ్లిక్‌గా ఈ అంశం గురించి మాట్లాడొద్దని ఇప్పటికే ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే కేడర్‌కు స్పష్టం చేశారు. అయినా కూడా పలువురు నేతలు మైక్ ముందుకు వచ్చి నాయకత్వ మార్పుపై తమ అభిప్రాయాలు చెబుతున్నారు. దీంతో సీఎం చైర్ హైడ్రామా ఇంకొన్నాళ్లు కొనసాగే అవకాశం ఉంది.

# బాంబుదాడిలో 9 మంది చిన్నారుల మృతి



అఫ్గానిస్థాన్ లో నిన్న అర్ధరాత్రి జరిగిన బాంబుదాడిలో తొమ్మిది మంది చిన్నారులతో సహా ఒక మహిళ మృతి చెందారు. ఈ దాడులకు పాకిస్థానే కారణమని అఫ్గాన్ తాలిబన్లు ప్రకటించారు. పాకిస్థాన్ తమ దేశంలోని పౌరుల ఇళ్లే టార్గెట్‌గా దాడి చేసిందని పేర్కొన్నారు. కాగా ఈ దాడిపై పాక్ ఇప్పటివరకూ ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. పాక్ అఫ్గాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తారా స్థాయికి చేరుకుంటున్నాయి. పాకిస్థాన్ సేనలు తమ దేశంలోని కోస్ట్ ప్రావిన్స్ గుర్‌బుజ్ జిల్లాలోని ఓ పౌరుడి ఇంటిపై దాడి చేశాయని మంగళవారం తాలిబన్లు ప్రకటించారు. ఈ దాడిలో 9 మంది చిన్నారులతో పాటు ఒక మహిళ మృతి చెందిందని తెలిపారు. అంతేకాకుండా కూనార్ తో పాటు మరో ప్రాంతంలో వైమానిక దాడులు జరిగాయని పేర్కొన్నారు. కాగా నిన్న పాకిస్థాన్ పెషావర్‌లో పాక్ పారామిలటరీ కేంద్రం టార్గెట్‌గా దాడులు జరుగగా అందులో ఆరుగురు మృతిచెందారు. ఆ మరునాడే అఫ్గానిస్థాన్‌లో దాడులు జరుగడంతో ఈ ఘటన పాకిస్థాన్ చర్యేనని ఆఫ్గాన్ ఆరోపిస్తుంది. అయితే ఈ దాడిపై పాకిస్థాన్ ఇప్పటివరకూ స్పందించలేదు. కొద్దిరోజుల క్రితం పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్ కోర్టు ప్రాంగణంలో జరిగిన ఆత్మాహుతి బాంబు దాడిలో 12మంది పౌరులు మృతి చెందారు. ఆ ఘటనకు టీటీపీ కారణమని ప్రకటించారు. కాగా అఫ్గాన్ టీటీపీ ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తుందని పాక్ నిందిస్తుంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌తో ప్రత్యక్ష యుద్ధానికి వెనుకాడబోమని ఆ దేశ మంత్రి ఖవాజా ప్రకటించారు. ఈ బాంబుదాడులతో ప్రస్తుతం రెండు దేశాల మధ్య సందిగ్ధ పరిస్థితులు ఏర్పడ్డాయి.

# నెతన్యాహు భారత పర్యటన రద్దు

**మహా:** ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు భారత్ పర్యటన రద్దైంది. ఇటీవల జరిగిన ఢిల్లీ ఎర్రకోట బాంబు పేలుళ్ల నేపథ్యంలో భద్రతా కారణాల రీత్యా నెతన్యాహు తన పర్యటన రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది. నెతన్యాహు భారత్ పర్యటన రద్దవడం ఈ ఏడాదిలో ఇది మూడోసారి. భారత్ ఇజ్రాయెల్ మధ్య మైత్రి గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. భారత్ ఆపదలో ఉన్న ప్రతీసారి నేనున్నానంటూ ఇజ్రాయెల్ ఆపన్న హస్తం అందించడానికి సిద్ధంగా ఉంటుంది. అయితే ఆ దేశ అధ్యక్షుడు బెంజిమన్ నెతన్యాహు ఈ ఏడాది చివర్లో భారత్ రావాల్సి ఉండగా కొద్దిరోజుల క్రితం ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన బాంబు పేలుళ్ల నేపథ్యంలో తన పర్యటన రద్దు చేసకున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాదిలో బెంజిమెన్ పర్యటన రద్దు కావడం ఇది మూడోసారి. గతంలో సెప్టెంబర్ 19న ఒకరోజు పర్యటన నిమిత్తం భారత్ రావాల్సి ఉండగా ఆ పర్యటనను రద్దు చేసుకున్నారు. అంతకు ముందు ఏప్రిల్‌లో సైతం బెంజిమిన్ పర్యటన రద్దైంది. బెంజిమిన్ నెతన్యాహు చివరిసారిగా 2018లో భారత్ లో పర్యటించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ ఏడాది ఆయన ఇండియా వచ్చే అవకాశాలు లేనట్లే కనిపిస్తుంది. 2026లో నెతన్యాహు భారత్ లో పర్యటించి ప్రధాని మోదీతో సమావేశమయ్యే అవకాశముంది. ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన కారుబాంబు దాడిలో 13మంది మృతి చెందగా పలువురు గాయపడ్డ సంగతి తెలిసిందే.

# ఈనెల 30న అఖిలపక్ష భేటీ

**ఢిల్లీ:** పార్లమెంట్ శీతాకాల సమావేశాల కోసం కేంద్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. డిసెంబర్ 1 నుంచి ప్రారంభమయ్యే ఈ సమావేశాలు మొత్తం 19వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఈ కాలంలో 15 సిట్టింగ్‌లు నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారు చేసింది. ఈ నేపథ్యంలో సమావేశాలు ఎటువంటి అంతరాయం లేకుండా జరగాలని భావించిన కేంద్రం.. నవంబర్ 30న అఖిలపక్ష సమావేశం నిర్వహించనుంది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు నేతృత్వంలో జరిగే ఈ భేటీలో.. ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బిల్లులపై, చర్చకు వచ్చే ముఖ్య అంశాలపై, విపక్షాల సహకారం అవసరంపై చర్చించనుంది. అయితే త్వరలో జరగనున్న పార్లమెంట్ సమావేశాలు వాడీవేడీగా సాగే అవకాశం ఉందని తెలుస్తోంది. అందుకు 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత



ప్రాంతాల్లో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై విపక్షాలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ అంశాన్ని పార్లమెంట్‌లో బలంగా లేవనెత్తి, ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నాయి.

# షాంఘై ఎయిర్‌పోర్ట్‌లో మహిళకు వేధింపులు : చైనా రియాక్షన్ ఇదే

అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన మహిళను చైనా అధికారులు షాంఘై విమానాశ్రయంలో 18 గంటల పాటు అక్రమంగా నిర్బంధించిన ఘటనలో చైనా స్పందించింది. షాంఘై విమానాశ్రయంలో భారతీయ మహిళను వేధించారనే ఆరోపణలను చైనా ఖండించింది. థాంగ్డోక్‌కు ఎదురైన అనుభవంపై స్పందన కోరగా, చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ ఆ మహిళ ఆరోపించినట్లుగా ఎటువంటి తప్పనిసరి చర్యలు, నిర్బంధం లేదా వేధింపులకు లేవని పేర్కొన్నారు. లండన్ నుంచి జపాన్‌కు ప్రయాణిస్తున్నకి షాంఘై పుడాంగ్ విమానాశ్రయంలో భారతీయ మహిళలను అడ్డుకున్న దుమారం రేగిన ఒక రోజు తరువాత డ్రాగన్ కంట్రీ దీనిపై వివరణ ఇచ్చింది. నవంబర్ 21న లండన్ నుండి జపాన్‌కు ప్రయాణిస్తున్న యూకేకి చెందిన భారతీయ పౌరురాలు పెమా వాంగ్‌జోమ్ థాంగ్‌డాక్, పాస్‌పోర్ట్‌లో జన్మస్థలం అరుణాచల్ ప్రదేశ్ అని పేర్కొనడంపై ఎయిర్‌పోర్ట్ ఇమ్మిగ్రేషన్ సిబ్బంది తనను ఆపారని తెలిపింది. చైనా ఇమ్మిగ్రేషన్ అధికారులు తీసుకున్న చర్యలు చట్టాలు , నిబంధనల ప్రకారం ఉన్నాయని పేర్కొంటూ ఈ సందర్భంగా వచ్చిన ఆరోపణలను తోసిపుచ్చింది. కాగా అరుణాచల్ చైనా భూభాగం అంటూ షాంఘైలో విమానంలో దిగిన థాంగ్లో పాస్‌పోర్ట్‌ను చూసిన చైనా ఇమ్మిగ్రేషన్ అధికారులు అమె పట్ల దురుసుగా ప్రవర్తించారు. జన్మస్థలం అరుణాచల్ ప్రదేశ్ అని గుర్తించిన వెంటనే అరుణాచల్ ప్రదేశ్ చైనాలో భాగం, కనుక ఇండియన్ పాస్‌పోర్ట్ చెల్లదని వాదించి అవమానించి వేధింపులకు గురిచేశారు. తదుపరి విమానం ఎక్కకుండా, కనీసం ఆహారం ఇవ్వకుండా అడ్డుకున్నారు. దీంతో ఆమె కొత్త టికెట్ కొనుగోలు చేయాల్సి వచ్చింది. దీంతో ఆమె థాంగ్‌డోక్ తన స్నేహితుడి ద్వారా షాంఘైలోని భారతీయ కాన్సులేట్‌కు సమాచారం అందించింది. భారతీయ అధికారుల జోక్యం తర్వాత ఆమెను రాత్రి ఆలస్యంగా విడుదల చేశారు. ఈ విషయాన్ని ఆమె స్వయంగా సోషల్ మీడియా ద్వారా వెల్లడించిన సంగతి తెలిసిందే.



# ఇప్పటికీ ఇది జరిగిందని నమ్మలేకపోతున్నా..

సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు పెళ్లికు ముందు కాబోయే భర్త లేదా భార్యకు సర్‌ప్రైజులు ఇస్తుంటారు. అవి చాలావరకు జీవితంలో మర్చిపోలేని మధుర స్మృతులుగా మిగిలిపోతుంటాయి. ఇప్పుడు టాలీవుడ్ స్టార్ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ కూడా తనకు కాబోయే భార్యకు ఊహించని సర్‌ప్రైజ్ ఇచ్చాడు. దీంతో ఆమె షాక్‌లోనే ఉండిపోయింది. ఇప్పటికీ ఇది జరిగిందని నమ్మలేకపోతున్నానని సోషల్ మీడియాలో తన ఆనందాన్ని పంచుకుంది.



సింగర్ రాహుల్ సిప్లిగంజ్ పెళ్లి చేసుకోబోతున్నాడు. ఈనెల 27న హరిణ్య అనే అమ్మాయితో ఏడడుగులు వేయబోతున్నాడు. ఇప్పటికీ పెళ్లికి ముందు జరిగే కార్యక్రమాలు మొదలైపోయాయి. తాజాగా హైదరాబాద్‌లో సంగీత్ పార్టీ జరగ్గా.. రాహుల్, హరిణ్య ఫ్రెండ్స్ అందరూ వచ్చారు. ఇదే వేడుకకు టీమిండియా స్పిన్నర్ చాహల్ కూడా వచ్చాడు. ఇతడు రావడానికి ఓ కారణముంది. హరిణ్యకు ఫేవరెట్ క్రికెటర్ ఇతడు. దీంతో ఇతడిని సంగీత్‌కి పిలిచిన రాహుల్.. తనకు కాబోయే భార్య హరిణ్యకు సర్‌ప్రైజ్ ఇచ్చాడు. దీంతో ఆమె ఆనందం పట్టలేకపోయింది. చాహల్‌తో కలిసి దిగిన ఫొటోలను హరిణ్య సోషల్ మీడియాలో పోస్ట్ చేసి తన సంతోషాన్ని బయటపెట్టింది. ఇప్పటికీ ఇది జరిగిందంటే నమ్మలేకపోతున్నాను. ఇలాంటి సర్‌ప్రైజ్ గిఫ్ట్ ఇచ్చినందుకు రాహుల్‌కు స్పెషల్ థాంక్స్ చెప్పింది. నిశ్చితార్థంలోనూ రాహుల్.. హరిణ్య కోసం ఖరీదైన హ్యాండ్ బ్యాగ్ గిఫ్ట్‌గా ఇచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా క్రికెటర్‌ని పిలిచి ఆమెని మరింత సంతోషపెట్టాడు. రాహుల్‌హరిణ్య పెళ్లికి సినీ, రాజకీయ ప్రముఖులకు ఆహ్వానం అందింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పలువురిని రాహుల్ స్వయంగా ఆహ్వానించాడు.




# వారణాసి స్ట్రాటజీని ఎన్టీఆర్-నీల్ పాటించనున్నారా?

రాజమౌళి - మహేష్ బాబు కాంబినేషన్‌లో రూపొందుతున్న క్రేజీ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు ఉన్న నేపథ్యంలో ఈ మూవీ టైటిల్‌ను భారీ ఈవెంట్ ద్వారా ప్రకటించిన విషయం తెలిసిందే. భారతీయ సినిమా ప్రమోషన్స్‌కు ఇది కొత్త నిర్వచనంగా మారింది. ఈ వినూత్న ప్రయత్నం దేశవ్యాప్తంగా మాత్రమే కాదు, హాలీవుడ్ మీడియా దృష్టిని కూడా ఆకర్షించి గ్లోబల్ లెవెల్‌లో పెద్ద చర్చగా మారింది. సాధారణంగా టైటిల్స్‌ను పోస్టర్, గ్లింప్స్ లేదా సోషల్ మీడియా పోస్టుల ద్వారా ప్రకటిస్తారు. కానీ వారాణాసి యూనిట్ మాత్రం పాత్రలు, కథ, థీమ్ వివరించే క్రమంలో స్టేజ్ ఈవెంట్ ఏర్పాటు చేసి ప్రమోషన్‌లో కొత్త మైలురాయి సృష్టించింది. దీనికి మంచి రెస్పాన్స్ రావడంతో ఇప్పుడు ఇదే స్ట్రాటజీని ఎన్టీఆర్‌ప్రశాంత్ నీల్ కాంబోలో రూపొందుతున్న సినిమాకి ఉపయోగించనున్నట్టు అర్థమవుతుంది. ఎన్టీఆర్‌ప్రశాంత్ నీల్ మూవీ టైటిల్‌పై భారీ ఆసక్తి నెలకొనగా, మూవీకి డ్రాగన్ అనే పేరు ఖరారు చేసినట్టు టాక్ వినిపిస్తుంది. అయితే డ్రాగన్’ పేరు ఇంకా నిర్ధారణ కాలేదని మైత్రి మూవీ మేకర్స్ ప్రొడ్యూసర్ రవి శంకర్ స్పష్టం చేశారు. “డ్రాగన్ కూడా ఓ ఆప్షన్ మాత్రమే. అధికారికంగా ఏ టైటిల్ ఫైనల్ కాలేదు. ఇది పూర్తిగా అంతర్జాతీయ స్థాయిలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్. ప్రశాంత్ నీల్ విజన్‌లో ఎన్టీఆర్ కొత్త అవతరం చూపించబోతున్నాడు. టైటిల్, ఫస్ట్ గ్లింప్స్ వారణాసి మాదిరిగానే ప్రాజెక్ట్‌కి తగ్గ స్థాయిలో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తామని తెలిపారు. గ్రాండ్ ఈవెంట్‌ను ఎంచుకోవడానికి కారణం.. ఫిల్మ్ ప్రమోషన్‌లో భారీ ఈవెంట్ మోడల్ ఎన్నో ప్రయోజనాలను కలిగిస్తోంది. సినిమా థీమ్‌ను స్పష్టంగా ప్రేక్షకులకు చెప్పే అవకాశం కలుగుతుంది. ఇలా చేస్తే గ్లోబల్ ఆడియన్స్‌ను చేరుకునే అవకాశం ఉంటుంది. హాలీవుడ్ మీడియా సహా విదేశీ ప్రెస్ అటెన్షన్, తక్కువ సమయంలో భారీ బజ్ క్రియేట్ చేయగలగడం, కంటెంట్‌పై తప్పుదారులు వెళ్లకుండా క్లారిటీ ఇవ్వడం కొత్త ట్రెండ్‌ను ఆమోదించేలా చేశాయి. వారణాసి ఈవెంట్ తర్వాత భారతీయ సినీ పరిశ్రమలో ‘టైటిల్ రివీల్ ఈవెంట్’ అనే కొత్త ప్రమోషనల్ ట్రెండ్ ప్రారంభమైంది. అదే మోడ్‌లో ఎన్టీఆర్ - నీల్ ప్రాజెక్ట్ కూడా అడుగులు వేస్తుండటం అభిమానుల్లో భారీ అంచనాలను పెంచింది.



# ఆస్కార్ బరిలో మన సినిమా..

ఆస్కార్ అవార్డ్ అనేది ప్రతి ఇండస్ట్రీ కల. భారతీయ సినిమాలకు, మరీ ముఖ్యంగా దక్షిణాది చిత్రాలకు చాన్నాళ్ల పాటు ఇది అందని ద్రాక్షలానే మిగిలింది. కానీ 'ఆర్ఆర్ఆర్'లోని నాటు నాటు పాటకు పురస్కారం దక్కడంతో యావత్ భారతదేశం సంతోషంతో ఉప్పొంగింది. ఇప్పుడు మరో హిట్ మూవీ.. ఆస్కార్ బరిలో నిలిచింది. అదే ఈ ఏడాది వందల కోట్లు సాధించి ప్రేక్షకుల్ని ఆకట్టుకున్న 'మహావతార్ నరసింహ'. సలార్, కేజీఎఫ్ తదితర మూవీస్ తీసిన హొంబలే ఫిల్మ్స్ నుంచి ఈ ఏడాది వచ్చిందీ యానిమేషన్ సినిమా. జులై 25న ఏ మాత్రం అంచనాల్లేకుండా థియేటర్ల రిలీజ్ చేశారు. తొలివారం పాజిటివ్, మౌత్ టాక్ రావడంతో ఓ మాదిరి కలెక్షన్ వచ్చాయి. రెండో వారం నుంచి ఇక తగ్గేదే లే అనేలా దూసుకుపోయింది. రూ.3040 కోట్ల బడ్జెట్‌తో తీస్తే ఓవరాల్‌గా రూ.300 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. పాన్ ఇండియా లెవల్లో సరికొత్త రికార్డులు సృష్టించింది. ఇకపోతే ఇప్పుడీ సినిమా ఆస్కార్ బరిలోనూ నిలిచింది. 2026 ఆస్కార్ పోటీలో ఉత్తమ యానిమేటెడ్ ఫీచర్ ఫిల్మ్ కేటగిరీలో పలు దేశాల నుంచి వచ్చిన 35 సినిమాల్లో 'మహావతార్ నరసింహ' కూడా ఒకటిగా నిలిచింది. మన దేశం నుంచి ఆస్కార్ బరిలో నిలిచిన తొలి యానిమేటెడ్ చిత్రం ఇదే కావడం విశేషం. ఒకవేళ ఆస్కార్ గెలుచుకుంటే మాత్రం అది మరొక అద్భుతం అవుతుందడంలో ఎలాంటి సందేహం లేదు. మహావతార్ నరసింహ సినిమా విషయానికొస్తే.. శ్రీ మహావిష్ణువు, నరసింహావతారం ఆధారంగా రూపొందిన చిత్రమిది. మీరు సృష్టించిన ఏ జీవి వల్ల, ఎలాంటి కాలంలోనూ ఏ అస్త్ర శస్త్రాల నుంచి తన ప్రాణాలకి ముప్పు కలగకూడదని బ్రహ్మ దేవుడి నుంచి రాక్షసరాజు హిరణ్యకశిపుడు వరం పొందుతాడు. ఆ తర్వాత ముల్లోకాలకు తానే అధిపతినని, తానే భగవంతుడినని ప్రకటించుకుంటాడు. భూలోకంలో ధర్మాన్ని కాలరాస్తాడు. తన సోదరుడి మరణానికి కారణమైన మహావిష్ణువుపై మరింత కోపంతో రగిలిపోతుంటాడు. కానీ తన కుమారుడు ప్రహ్లాదుడు... శ్రీవిష్ణువుకి మహా భక్తుడిగా మారతాడు. ఇది సహించలేని హిరణ్యకశిపుడు.. ప్రహ్లాదుడిని చంపేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేశాడు? తనకెంతో ప్రీతిపాత్రమైన భక్తుడు ప్రహ్లాదుడిని మహావిష్ణువు ఎలా కాపాడుకున్నాడు? ఎలాంటి పరిస్థితుల్లో నరసింహావతారం ఎత్తాల్సి వచ్చింది? హిరణ్యకశిపుడి సంహారం ఎలా జరిగింది? అనేదే సినిమా స్టోరీ.

# ప్రకృతి వైద్యమే మంచిదా..!

**ఆధునిక వైద్యం కొంత పుంతలు తొక్కుతున్న వేళ..చాలామంది ప్రకృతి వైద్యం వైపుకే మగ్గు చూపుతున్నారు. ఆఖరికి సెలబ్రిటీలు, ప్రముఖులు కూడా వాటినే ప్రమోట్ చేస్తుండటం విశేషం. అయితే పూర్తిగా ప్రకృతి వైద్య మీద ఆధారపడితే కష్టం అని..ఆధునిక చికిత్సల తోపాటు దీన్ని తీసుకుంటే బెటర్ అనేది కొందరి నిపుణులు వాదన. అయితే తాజాగా టాలీవుడ్ నటి సోనాలి బింద్రే ఈ ప్రకృతి వైద్యంపై ఆమె పెట్టిన పోస్ట్ హాట్‌టాపికగ్ మారింది. పైగా ఆమెకు పిచ్చి పట్టిందా అంటూ తిట్టిపోస్తున్నారు కూడా. కానీ సోనాలి మాత్రం తన వాదనను సమర్థించడమే కాదు అది తన అనుభవం అని నొక్కి చెబుతూ మరోసారి పోస్ట్ పెట్టారామె. అసలు ఇంతకీ ఆమె ఏం అన్నారు? అన్నింట్లకంటే ప్రకృతి వైద్యమే మంచిదా అంటే..**



గతవారం సోషల్ మీడియ ఎక్స్‌లో ఆటోఫాగి గురించి రాసుకొచ్చింది. తనకు 2018లో కేన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయ్యిందని, అప్పుడే తన ప్రకృతి వైద్యుడు ఈ సహజ చికిత్సను పరిచయం చేసినట్లు తెలిపింది. దానిగురించి పరిశోధించి మరీ అనుసరించినట్లు పేర్కొంది. ఆ ఆటోఫాగిని ఇప్పటికీ అనుసరిస్తున్నట్లు తెలిపింది.

**ఆటోఫాగి అంటే..**

ఒక కణం తనను తాను శుభ్రం చేసుకునే సహజ ప్రక్రియ, దీని ద్వారా అది పాత, దెబ్బతిన్న కణ భాగాలను విచ్ఛిన్నం చేసి, వాటిని తిరిగి ఉపయోగించుకుంటుంది. ఇది కణ ఆరోగ్యాన్ని నిర్వహించడానికి, కణాలలో శక్తిని పునరుత్పత్తి చేయడానికి సహాయపడుతుంది, ముఖ్యంగా ఉపవాసం లేదా ఒత్తిడి వంటి పరిస్థితులలో ఇది చాలా కీలకం. అందుకు ది లివర్ డాక్ ఆన్‌గా ప్రసిద్ధి చెందిన హెపాటాలజిస్ట్ సిరియాక్ అబ్బీ ఫిలిప్స్ స్పందించి పోస్ట్‌లో ఇలా రాసుకొచ్చారు. సోనాలి తన కేన్సర్ చికిత్స కోసం ఆధునిక వైద్యం వైపు మొగ్గు చూపారని గుర్తు చేశారు. "కీమోథెరపీ, రేడియేషన్, శస్త్రచికిత్సతో సహా తీవ్రమైన కేన్సర్ చికిత్సల కోసం న్యూయార్క్‌కు వెళ్లారని చెప్పుకొచ్చాడు. 2019లో ఆ వ్యాధి నుంచి ఉపశమనం పొంది అధికారికంగా కేన్సర్ రహితంగా భారతదేశానికి తిరిగి వచ్చారని గుర్తు చేశాడు. అంతేగాదు అధునాతన క్యాన్సర్ చికిత్స ఆసుపత్రిలో కీమోథెరపీ, రేడియేషన్,శస్త్రచికిత్స వల్లే మీకు ఉపశమనం లభించిందని పేర్కొన్నాడు. ముమ్మాటికి ఇది ప్రకృతి వైద్యం కాదని, శాస్త్రీయ చికిత్సే మీకు హెల్ప్ అయ్యిందంటూ పోస్ట్‌లో రాసుకొచ్చారు.

దాంతో సోనాలి తాజాగా తన ఎక్స్ పోస్ట్‌లో అతడు పెట్టిన ఫోటోని స్క్రీన్‌షాట్ తీసి మరీ పోస్ట్‌లో ఇలా స్పష్టం చేసింది. ఆ కేన్సర్ వ్యాధి తెచ్చే భయం అంతా ఇంత కాదు. నొప్పి, అనిశ్చతి వంటి వాటిని తట్టుకోవాలి. అందుకు అభ్యాసం, అనుభవం అత్యంత ముఖ్యం. ఇప్పటివరకు తాను చెప్పిన వన్ని తన అనుభవం ఆధారంగా చెప్పాను. తాను పదే పదే చెప్పినట్లుగా.. ఏ రెండు కేన్సర్లు ఒకేలా ఉండవు. అలాగే చికిత్సా విధానాలు కూడా వేరుగా ఉంటుంది. చాలా సమగ్రంగా పరిశోధన, వైద్య మార్గదర్శకత్వం తర్వాత వ్యక్తగతంలో తెలుసకున్నది ఈ ఆటోఫాగి. అప్పట్లో దీని ప్రభావం, తేడాను గమనించానని, పైగా అది నేటికి కొనసాగుతుందని పేర్కొంది. అయినా అందరూ నాతో ఏకభవించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే.. వేర్వేరు విధానాల వైపు మొగ్గు చూపుతున్నందున..తన మాటలను తోసిపుచ్చాల్సిన పనిలేదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది సోనాలి. తన అనుభవాన్ని చాలా నిజాయితీగా పంచుకున్నానే తప్ప తప్పుదోవ పట్టించే ఉద్దేశ్యమే లేదని,ప్రకృతి వైద్యాన్ని సమర్థిస్తు పోస్టు ట్టారు. అందుకుగాను ది లివర్ డాక్ ఇలా పోస్ట్ పెట్టింది.సోనాలి బింద్రే ఒక పిచ్చిది కాదు. ఆమె సలహా తీసుకుంటున్న ప్రకృతి వైద్యుడు ఒక పిచ్చివాడు. సోనాలి బింద్రే, ఆమెకు ముందు తర్వాత చాలా మంది ఇలాగే అనుసరించి, బాధతులుగా మారారని ఫైర్ అయ్యింది. అయినా విద్య తెలివి తేటలకు, హేతుబద్ధతకు సమానం కాదు అనే విషయంపై దృష్టి పెట్టండి అని పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం నెట్టింట ఈ అంశం హాట్‌టాపిక్‌గా మారి, చర్చనీయాంశంగామారింది.



# పూరీసేతుపతి పూర్తి

‘పూరీసేతుపతి’ సినిమా షూటింగ్ పూర్తయింది. విజయ్ సేతుపతి హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం ‘పూరీసేతుపతి’ (వర్కింగ్ టైటిల్). ఈ చిత్రంలో సంయుక్త, టబు, విజయ్ కుమార్ ప్రధానపాత్రల్లో నటించారు. ఛార్మీ కౌర్ సమర్పణలో పూరి జగన్నాథ్, జేబీ నారాయణరావు కొండ్రోల్లా నిర్మించారు. ఈ సినిమా చిత్రీకరణ పూర్తయినట్లు మేకర్స్ ప్రకటించారు. ‘‘త్వరలోనే టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేస్తాం. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తాం’’ అని యూనిట్ పేర్కొంది.

# రాజు వెడ్స్ రాంబాయి కలెక్షన్స్ ఎంతంటే?



అఖిల్ రాజ్, తేజస్విని జంటగా నటించిన చిత్రం ‘రాజు వెడ్స్ రాంబాయి’. ఈ నెల 21న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం .. తొలిరోజే హార్ట్ టచింగ్ లవ్ స్టోరీ అంటూ ప్రేక్షకులు, క్రిటిక్స్ నుంచి ప్రశంసలు అందుకుంది. ఈ సినిమా మంచి ఓపెనింగ్స్ తో బాక్సాఫీస్ జర్నీ మొదలుపెట్టింది. 4 రోజుల్లో ఈ సినిమాకు 9.08 కోట్ల రూపాయల గ్రాస్ వసూళ్లు దక్కాయి. ఈ సినిమాకు రోజు రోజుకూ కలెక్షన్స్ పెరుగుతున్నాయి. మొదటి రోజు కంటే రెండో రోజు, రెండో రోజును మించిన వసూళ్లు మూడో రోజు, మూడో రోజును మించి నాలుగో రోజు ఈ చిత్రానికి కలెక్షన్లు దక్కాయి. వీక్ డేస్ లోనూ "రాజు వెడ్స్ రాంబాయి" బాక్సాఫీస్ వద్ద స్ట్రాంగ్ హోల్డ్ తో రన్ అవుతుండటం విశేషం. "రాజు వెడ్స్ రాంబాయి" చిత్రాన్ని డా.నాగేశ్వరరావు పూజారి సమర్పణలో డోలాముఖి సుబల్టర్న్ ఫిలింస్, మాన్‌సూన్స్ టేల్స్ బ్యానర్స్ పై వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మించారు. సాయిలు కంపాటి దర్శకత్వం వహించారు. వంశీ నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొచ్చారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com